తెలంగాణ కెరటం
TELANGANA KERATAM
తెలుగు దిన పత్రిక
TELUGU DAILY NEWS PAPER
తెలంగాణ,   సంపుటి : 3   సంచిక :350 శుక్రవారం 11- 10-2024 పేజీలు : 12,  వెల : 3 -
PUBLISHED FROM Hyderabad, Nalgonda, Karim Nagar, Warangal, Khammam,Vijayawada,Vishakhapatnam, Tirupathi

# అశ్రునయనాల మధ్య రతన్ టాటా అంత్యక్రియలు




అశ్రునయనాల మధ్య రతన్ టాటా అంత్యక్రియలు
మహారాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాలతో నిర్వహణ
అమిత్ షా, సీఎం షిండే, పారిశ్రామిక దిగ్గజాల నివాళి





## ఊరూవాడా సద్దుల బతుకమ్మ సంబరాలు

ట్యాంక్‌బండ్‌పై వైభవంగా బతుకమ్మ సంబరం
పలు జిల్లాల్లో వేడుకగా సాగిన ఉత్సవాలు



2లో

# ముగిసిన బతుకమ్మ వేడుకలు

### ఊరూవాడ సంబరాలతో వీడ్కోలు - హైదరాబాద్ సహా పట్టణాల్లో ప్రత్యేక ఏర్పాటు

హైదరాబాద్,అక్టోబర్10 **తెలంగాణ కెరటం** తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగ తుది అంకానికి చేరింది. గురువారం సద్దుల బతుకమ్మతో పండగ ముగిసింది. ఊరూవాడా తొమ్మిది రోజులుగా బతుకమ్మ పండగ జోరుగా సాగుతోంది. ఆడపడుచుల రాకతో గ్రామాలు కళకళలాడుతున్నాయి. సద్దుల బతుకమ్మ వేడుకలుకు పల్లెలు మొదలు పట్టణాల వరకు ముస్తాబయ్యాయి. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా బతుకమ్మను నిర్వహించారు. సిద్దిపేట, వరగంల్ తదితర పట్టణాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రకృతి రమణీ యకతకు బతుకమ్మ నిదర్శనం. ఆశ్వయుజ మాసం శుద్ధ పాఢ్యమి నుంచి తొమ్మిది రోజుల పాటు బతుకమ్మను వేడుకగా జరుపుకున్నారు. రంగురంగుల పూలను త్రికోణాకృతిలో పేర్చి, అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ..ఆడి, పాడతారు. అప్పుడు మహిళలు పాడే పాటలు మనసుకు హ



మిగతా 2లో

# నేను పదవుల కోసం ఏనాడూ పాకులాడలేదు..




హైదరాబాద్ :**తెలంగాణ కెరటం** నేను పదవుల కోసం ఏనాడూ పాకులా డలేదు.. నా చరిత్ర అందరికీ తెలుసు అని బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంపై తుపాకీ పెట్టిన రేవంత్ రెడ్డా నా గురించి మాట్లాడేది అని వినోద్ కుమార్ చురకలంటిం చారు.తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు.నాకు ఓడిపోతే కేసీఆర్ ఉద్యోగం ఇచ్చారని రేవంత్ మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో ఆరంభం నుంచి నేను ఉన్నాను. నేను తెలంగాణ కోసం ఎంపీగా రాజీనామా చేసి గెలిచాను. ఢిల్లీలో తెలంగాణ కోసం 32 పార్టీలను ఒప్పించేందుకు కేసీఆర్‌తో కలిసి ప్రయత్నించాను. ప్లానింగ్ బోర్డు చైర్మన్‌గా నా భాద్యతను తెలంగాణ అభివృద్ధి కోసం నిర్వర్తిం చాను. నా గురించి సీఎం హేళనగా మాట్లా డారు కనుకే స్పందిస్తున్నానని వినోద్ కుమార్ తెలిపారు.కేసీఆర్ ఉద్యోగాలు ఇచ్చినా మేము ప్రచారం చేసుకోలేదు. మేము ఉద్యోగాలు ఇస్తే నియామక పత్రాలు పోస్టులో వెళ్ళేవి. ఇపుడు ఎల్బీ స్టేడియంలో ఇస్తున్నారు.

మేమిచ్చిన నోటి ఫికేషన్లకు ఉద్యోగాలు ఇచ్చి ప్రచారం చేసుకుంటున్నారు. 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చాక ప్రచారం చేసుకోండి. కేసీఆర్ వల్లే తెలంగాణ వచ్చిందన్న రేవంత్ ఇపుడు కొరివి దయ్యం అంటున్నారు.

రేవంత్ రెడ్డికి ఎన్ని నాలుకలు ఉన్నాయి..? రేవంత్ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన నోటిఫికేషన్లు లేనే లేవు అని వినోద్ కుమార్ స్పష్టం చేశారు.

## రతన్ టాటా మరణంతో నటి సిమీగరేవాల్ సంతాపం

మీరు లేని లోటు భరించడం కష్టం అంటూ పోస్ట్



2లో

## మంత్రి కొండా సురేఖకు కోర్టు నోటీసులు



2లో

# అశ్రునయనాల మధ్య రతన్ టాటా అంత్యక్రియలు














ముంబై,అక్టోబర్10:పారిశ్రామిక దిగ్గజం,టాటా గ్రూప్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య పూర్తయ్యాయి. మహారాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాలతో నిర్వహించారు. అంతకుముందు పలువురు ప్రముఖులు రతన్ టాటా పార్థివదేహం వద్ద నివాళి అర్పించారు. ప్రజల సందర్శన కోసం టాటా పార్థివదేహాన్ని ఆయన నివాసం నుంచి ఎన్‌సీపీఏ గ్రౌండ్‌కు తరలించారు. అనంతరం గురువారం సాయంత్రం అక్కడ నుంచి వర్లీ వరకు కొనసాగిన అంతిమయాత్రలో భారీ సంఖ్యలో ప్రముఖులు, అభిమానులు పాల్గొన్నారు. వర్లీ శ్మశానవాటికలో రతన్ టాటా పార్థివదేహానికి అంత్యక్రియలు పూర్తిచేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో నిర్వహించింది. అయితే, పార్సీ మతస్థుడైనప్పటికీ ఎలక్ట్రిక్ విధానంలో అంత్యక్రియలు పూర్తయ్యాయి. కేంద్రహోంమంత్రి అమిత్ షా, కేంద్రమంత్రులు పీయూష్ గోయల్, సిఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటి సిఎం ఫడ్నవీస్, శక్తికాంద్ దాస్, అంబానీ దంపతులు, ఇతర ప్రముఖులు నివాళి అర్పించారు. హిందూ, ముస్లింల మాదిరి కాకుండా పార్సీల అంత్యక్రియలు భిన్నంగా ఉంటాయి. మానవ శరీరాన్ని ప్రకృతి బహుమతిగా భావిస్తారు. అందుకే శరీరాన్ని తిరిగి ఇచ్చే సంప్రదాయాన్ని పాటిస్తారు. దహనం, ఖననం చేయడం వల్ల ప్రకృతి వనరులైన నీరు, గాలి, అగ్ని కలుషితం అవుతాయని జొరాస్ట్రియన్‌ల విశ్వాసం. అందుకే ప్రత్యేక విధానంలో అంత్యక్రియలు చేస్తారు. అంత్యక్రియలకు ముందు పార్సీ సంప్రదాయం ప్రకారం ప్రార్థనలు నిర్వహిస్తారు. అనంతరం పార్థివదేహాన్ని అంత్యక్రియల కోసం నిర్దేశిరచిన ప్రత్యేక ప్రదేశానికి తీసుకెళ్తారు. దాన్ని టవర్ ఆఫ్ సైలెన్స్ లేదా దఖ్మా అని పిలుస్తారు. రాబందులు వచ్చి తినేందుకు వీలుగా ఆ ప్రదేశంలో పార్థివదేహాన్ని ఉంచుతారు. ఈ మొత్తం పద్ధతిని దోఖ్‌మేనాశీనిగా పేర్కొంటారు. మన దేహం ప్రకృతి నుంచి వచ్చింది అలాగే తిరిగి ఐక్యమవ్వాలని వీరి ఆశయం. పార్సీల సంప్రదాయం ఇలా ఉన్నప్పటికీ..మారుతున్న పర్యావరణ పరిస్థితులు, రాబందుల సంఖ్య తగ్గిపోవడం వంటి సమస్యల కారణంగా దఖ్మా పద్ధతిలో అంత్యక్రియలు కష్టంగా మారింది. దీంతో సోలార్ లేదా విద్యుత్ విధానంలో దహన వాటికల్లోనే పార్సీలు అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. నీరు, అగ్ని, నేల కాలుష్యం కాకుండా జొరాస్ట్రియన్ నియమాలకు అనుగుణంగానే అంతిమ సంస్కారాలు కొనసాగిస్తున్నారు.రతన్ టాటా మరణించిన తర్వాత ఆయన అంత్యక్రియలు ఏ పద్ధతిలో జరుపుతారన్న దానిపై విస్తృత చర్చ జరిగింది. ఆయన పార్దీవ దేహం వద్ద పార్శీ, మస్లిం, క్రిస్టియన్ , సిఖ్ అలాగే హిందూ మతాలకు చెందిన వారు ప్రార్థనలు చేస్తూ కనిపించారు. రతన్ టాటాకు నివాళు



లు అర్పించేందుకు పెద్ద ఎత్తున ప్రజలు, వీఐపీలు ముంబైకి తరలి వచ్చారు రతన్ టాటా ఒక్క వ్యాపారవేత్తంగానే కాకుండా సేవతత్పరతో చాలా దేశ ప్రజల మన్ననలు పొందారు. అందుకే ఆయన లేరనే వార్త తెలిసిన తర్వాత అందరూ సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## రతన్ టాటా మరణంతో నటి సిమిగరేవాల్ సంతాపం

### మీరు లేని లోటు భరించడం కష్టం అంటూ పోస్ట్



ముంబై,అక్టోబర్10 దిగ్గజ పారిశ్రామిక వేత్త, టాటా గ్రూప్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా (86) మృతి ప్రతిఒక్కరిని ఎంతగానో బాధించింది. ప్రముఖులు, సినీ దిగ్గజాలు, వ్యాపారవేత్తలు అందరూ ఆయన మృతికి సంతాపం ప్రకటించారు. ఆయన సన్నిహితురాలు, అలనాటి నటి సిమి గరేవాల్ టాటా మృతిపై ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'మీరు ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయారని చెబుతున్నారు. ఆ లోటు భరించడం చాలా కష్టం.. వీడ్కోలు నేస్తమా' అంటూ 'ఎక్స్' వేదికగా పోస్ట్ పెట్టారు. రతన్ టాటాతో దిగిన ఫొటోను పంచుకున్నారు. పారిశ్రామిక మేరు నగధీరుడు సిమి గరేవాల్ చాలాకాలం కిందట రతన్‌టాటాతో ప్రేమలో పడ్డారు. ఆయనతో సన్నిహితంగా మెలిగినట్లు సిమి గతంలో స్వయంగా వెల్లడించారు. ఆ తర్వాత తాము విడిపోయామని, తరువాత స్నేహితులుగా కొనసాగుతున్నట్లు ఆమె తెలిపారు. టాటా నిరాడంబరమైన వ్యక్తి, పర్‌ఫెక్ట్ జెంటిల్‌మెన్ అని కొనియాడారు. లూథియానాలోని ఆర్మీ కుటుంబంలో జన్మించిన సిమి గరేవాల్ 1962లో సినీరంగంలో ప్రవేశించారు. ఆ తర్వాత బాలీవుడ్, బెంగాలీ సినిమాల్లోను నటించారు.

## ముగిసిన బతుకమ్మ వేడుకలు

(మొదటి పేజి (తరువాయి)

త్తుకుంటాయి. ఏరోజు ప్రత్యేకత ఆ రోజుదే. ఇలా తొమ్మిది రోజులు ఆడిన బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేసి, నైవేద్యంగా పెట్టిన ప్రసాదాన్ని ఆడపడుచులంతా పంచుకున్నారు. తొమ్మిదో రోజు వేడుకగా సద్దుల బతుకమ్మను నిర్వహించి గౌరీదేవిని సాగనంపారు. ఇదో రకంగా గౌరీపూజను చేయడం.. అమ్మవారికి దసరా ముందు శరన్నవరాత్రులు ఎలా జరుపుతామో తెలంగాణాలో 9రోజులపాటు బతుకమ్మ వేడుకలను అలా జరుపడం ఆనవాయితీ. ఈ 9 రోజుల్లో కూడా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలంతా గుమిగూడా ఆడుకోవడం...ఆడపిల్లలను ఇంటికి రప్పించి వేడుక చేయడం పెద్ద సరదా. రంగురంగుల పుష్ప సౌందర్యాల హంగులతో సింగారించుకొనే బంగరు కల్పవల్లిగా బతుకమ్మను తెలంగాణవాసులు భావిస్తారు.

ఓ పళ్లెంలో గుమ్మడి ఆకులు పరచి, వాటిని పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. ముందుగా గుమ్మడి పువ్వుల్ని అమర్చి- అక్కడే తంగేడు, బీర, గన్నేరు, నిత్య మల్లె, బంతి వంటి పుష్పాల్నిపేర్చి కూర్చడం కళాత్మకంగా చేస్తారు. అదే పువ్వుల దొంతరపై తమలపాకులో పసుపు గౌరమ్మను అలంకరిస్తారు. ఆ పుష్ప సముదాయాన్నే బతుకమ్మగా వ్యవహరిస్తారు.

## ఊరూవాడా సద్దులబతుకమ్మ సంబరాలు

హైదరాబాద్,అక్టోబర్10

తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. చివరి రోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలంతా ఒక్కచోట చేరి ఆడిపాడుతూ సంబురాలు చేసుకున్నారు. మహిళలంతా తీరొక్క పువ్వులతో భక్తి శ్రద్ధలతో బతుకమ్మను పేర్చారు. బతుకమ్మ సంబుం ాలతో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ పరిసరాలు వెలుగులీనాయి. వేలాదిమందితో బతుకమ్మ ర్యాలీ నిర్వహించారు. అలాగే ట్యాంక్ బండ్ పరిసరాలు మహిళల సందడితో కళకళ లాడింది. ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్కలు సంబురాలకు హాజరయ్యారు. వందలాది మంది మహిళలు 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో' అంటూ ఆడిపాడారు. వేలాది మంది మహిళలతో హనుమకొండ పద్మాక్షి అమ్మవారి గుండం కిక్కిరిసిపోయింది. వికారాబాద్ జిల్లా తాండూరులో మహిళలు భక్తి శ్రద్ధలతో బతుకమ్మ ఆడారు. కరీంనగర్, నల్గొండ, అదిలాబాద్ తదితర జిల్లాల్లో బతుకమ్మ సంబరాలు కోలాహలంగా సాగుతున్నాయి. తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన ఈ సంబురాలు నేటితో ముగిసాయి. తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. గురువారం చివరి రోజైన సద్దుల బతుకమ్మ కావడంతో తెలంగాణ గల్లీగల్లీ నుంచి హైదరాబాద్ బస్తీల వరకు వేడుకలు ఆకాశాన్ని అంటాయి. ఇటు





ట్యాంక్‌బండ్ పరిసరాల్లో మంత్రి సీతక్క సహ పలువురు మహిళ నేతలు, మహిళలు, యువతులు పెద్ద ఎత్తున తరలివచ్చి బతుకమ్మ సంబరాల్లో పాల్గొనగా.. మరోపక్క ఊరూవాడా పూలవనంలా మారిపోయింది. మహిళలు, యువతులు, చిన్నారుల ఆటపాటలతో రాష్ట్ర వ్యాప్తంగా సందడి వాతావరణం నెలకొంది. అక్టోబర్ 2న ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన ఉత్సవాలు సద్దుల బతుకమ్మతో ముగుస్తున్నాయి. రాష్ట్ర ఆవిర్భావం నుంచే బతుకమ్మ సంబురాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోంది. దీంతోపాటు బతుకమ్మను రాష్ట్ర పండుగగా గుర్తించి గౌరవించింది. బతుకమ్మల నిమజ్జనానికి ఊళ్లలో ఉండే చెరువులతో పాటు హైదరాబాద్ వాసులు తమ సమీప నీటి వనరులను ఉపయోగించుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు రాజ్‌భవన్‌లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సతీమణి సుధాదేవ్ పాల్గొన్నారు. గవర్నర్‌గా నియమితులైన తర్వాత తొలిసారి సంబురాలు జరుపుకుంటుండడంతో పూల పండుగ విశిష్టతను అధికారులు గవర్నర్ దంపతులకు అధికారులు వివరించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మనకు పూర్వీకులు ఇచ్చిన గొప్ప ఆచారం, సంస్కృతీ బతుకమ్మ అన్నారు. భవిష్యత్ తరాలకు ఈ పండుగను అందించడమే మన బాధ్యత అని, చెరువులను కబ్జాలు కాకుండా కాపాడుకుందామని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ఈ రోజు చెరువులు కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని, చెరువులకు పూజలు చేసే పండుగ బతుకమ్మ అని, తెలంగాణ అంటేనే చెరువులు అని, బతుకమ్మ చెరువుల్లో నీరు తాగేదని, పొలాలకు నీరు అందించేదని ఆమె తెలిపారు. మన జీవన శైలి చెరువులపై ఆధారపడి ఉందని, హైదరాబాద్‌కు లేక్ సిటీ అని పేరు ఉండేదని, కానీ, ఈ రోజు అవి కనుమరుగు అయిపోయాయని ఆమె తెలిపారు.

## మంత్రి కొండా సురేఖకు కోర్టు నోటీసులు

తెలంగాణ మంత్రి కొండా సురేఖకు కోర్టు నోటీసులు జారీ చేసింది. కొద్దిరోజుల క్రితం అక్కినేని నాగార్జున కుటుంబం మీద ఆమె చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారాన్నే రేపాయి.ఈ క్రమంలో మంత్రి తమ కుటుంబంపై అమర్యాద పూర్వక వ్యాఖ్యలు చేశారని నాగార్జున కోర్టును ఆశ్రయించి పరువు నష్టం దావా వేశారు.రాజకీయ లబ్ధి కోసమే మంత్రి కొండా సురేఖ తమ కుటుంబంపై తప్పుడు వ్యాఖ్యలు చేశారని సినీ నటుడు నాగార్జున నాంపల్లి కోర్టులో స్టేట్‌మెంట్ ఇచ్చారు. అయితే, తాజాగా స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టు మంత్రి కొండా సురేఖకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ ఈ నెల 23న జరగనుంది.కొండా సురేఖ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి కూడా తీవ్రమైన వ్యతిరేకత వచ్చింది. రాజకీయ పరంగా మాజీ మంత్రి కేటీఆర్‌ను దూషించే క్రమంలో సినీనటి సమంత విడాకులు, రకుల్ ప్రీత్‌సింగ్ పెళ్లి, అక్కినేని నాగార్జున కుటుంబం, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్



వ్యవహారాలను లేవనెత్తుతూ కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలే ఈ వివాదానికి కారణం అయ్యాయి.

## రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందిన హోమ్ గార్డ్




తెలంగాణా కెరటం :మెట్ పల్లి ప్రతినిధి, అక్టోబర్ 10బీ
ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మెట్ పల్లి పట్టణం, వెంకట్రావుపేట శివారులో చోటు చేసుకుంది.... పూర్తి వివరాలకు వెళ్తే, మెట్ పల్లి పట్టణంలో నివాసం ఉంటున్న "ఓంకర్ సుబ్బరాజు" గత కొన్ని రోజులుగా జగిత్యాల జిల్లా రూరల్ పోలీస్ స్టేషన్లో హెూమ్ గార్డ్ గా పని చేస్తున్నాడు, ఈ రోజు తెల్లవారు జామున హెూండా షో రూంకి ఎదురుగా వున్నా టిఫిన్ సెంటర్ నుండి టిఫిన్ తీసుకోని ఇంటికి తిరిగి వెళ్తున్న క్రమంలో నిజామాబాదు నుండి వరంగల్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్ (టి ఎస్16 యూసి 9963) వేగంగా ఢీ కొట్టడంతో సుబ్బరాజు తల బద్దలై మెదడు బయట పడి అక్కడికక్కేడే మృతి చెందాడు, విషయం తెలుసుకున్న మెట్ పల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి సంఘటన స్థలానికి చేరుకొని మృతాదేహాన్ని పోస్ట్ మోర్టం నిమిత్తం మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేశారు.....

## కౌండిన్య సేన దుర్గామాత ను దర్శించి అన్నప్రసాదమ్ లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు...



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10:కామారెడ్డి జిల్లా కేంద్రంలో హౌసింగ్ బోర్డు కాలనీ లో కౌండిన్య సేన దుర్గామాతను దర్శించి అన్నప్రసాదమ్ లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్, న్యాయవాది దేవరజ్ గౌడ్, గోనె శ్రీనివాస్, పంపరి లక్ష్మణ్, దోమకొండ శ్రీనివాస్, తెజపు ప్రసాద్ , జమీల్ కాలనీ వాసులు చీటీ పాండురంగారావు. మరియూ భక్తులు పాల్గొన్నారు....

## బతుకమ్మ పాటల పుస్తకావిష్కరణ చేసిన కౌన్సిలర్ వనిత రామ్మోహన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10:బతుకమ్మ పాటల పుస్తకావిష్కరణ స్థానిక కామారెడ్డి పట్టణ 15.వ.వార్డ్ కౌన్సిలర్ శ్రీ మతి వనితా రాంమోహన్ శ్రీమతి బెజుగామ భాగ్యలత రచించిన "సకల దేవతల మంగళ హారతులు మరియు బతుకమ్మ పాటలు" పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ" కేవలం ఆధ్యాత్మిక చింతన తో మాత్రమే కాకుండా సామాజిక చైతన్యం తో బతుకమ్మ పాటలు రచించడం గొప్ప విషయం" అంటూ రచయిత్రిని ప్రశంసించారు."ఈ దసరా నవరాత్రుల్లో, బతుకమ్మ ఉత్సవాల్లో ఇంత మంచి పుస్తకాన్ని తన చేతుల మీదుగా ఆవిష్కరణ చేసే అవకాశం కలిగినందుకు సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమానికి శ్రీమతి పబ్బ విజయశ్రీ అధ్యక్షత వహించగా, శ్రీమతి వీరమణి పుస్తక సమీక్ష నిర్వహించారు. రచయిత్రి భాగ్యలత మాట్లాడుతూ సమాజంలోని ప్రతి మహిళా తనకంటు ఒక ప్రత్యేకతను సాధించుకోవాలనీ ఇందుకు తగిన ప్రణాళికను తానే తయారు చేసుకొని సంప్రదాయ బద్ధంగా దేశానికి ఆదర్శవంతమైన వారసత్వ నిర్మాణం చేయాల"ని "సందేశించారు.ఇంకొక విశేషం ఏమంటే ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి స్థానిక శ్రీనివాస్ నగర్ కాలనీకి చెందిన" శ్రీ మంగళగౌరీ శివ పంచాయతన సహిత అభయాంజనేయ స్వామి" ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ ఆవిష్కరణ ఉత్సవంలో మహిళలు మాత్రమే అధిక సంఖ్యలో పాల్గొని రచయిత్రి ని ఘనంగా సత్కరించారు. రచయిత్రి రచించిన పాటలను శ్రీమతి నిర్మలామోహన్ ,పావనశ్రీ, శ్రీదాశరథి ,ప్రణీత,స్వప్న,లీలా శుక ప్రియా, లీలామయూఖ,శృతి మధురంగా గానం చేసి,సభను అలరించారు.కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు తమ సతీమణులు మల్లీశ్వరి,జమున లతో సహా రచయిత్రి దంపతులను కన్నుల పండుగగా సన్మానించారు.


# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్











తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 10):నాగర్ కర్నూల్ జిల్లా పెద్దమందడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం కల్పించిన మౌళిక వసతులను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించాలని వైద్య సిబ్బందిని జిల్లా కలెక్టర్,ఆదేశించారు.గురువారం జిల్లాలోని నాగర్ కర్నూల్ మండలంలో ని పెద్ద ముద్దునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్. హాస్పిటల్లోని పేషెంట్లను ఎక్కడి నుంచి వచ్చారు వైద్యం సరిగా అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు
. ఫార్మసీ భాగంలో మందులు అన్ని ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది సకాలంలో విధులకు చేరుకోవాలని, పేషెంట్లు ఎడల సౌమ్యంగా మాట్లాడాలని తెలియజేశారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి భవనం, ఇన్ఫ్రాస్ట్రక్చర్, సౌకర్యాలు అన్ని బాగున్నాయని, వీటిని వంద శాతంవినియోగించాలని అన్నారు. రోజుకు ఎంత మంది ఓపి పెషంట్లు వస్తారని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. ఒపి పెషంట్ల సంఖ్యను పెంచేలా ఆశా వర్కర్లు ఇంటింటికి వెళ్లి అందించే వైద్య సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచుంచారు. పిహెచ్సిలో ఎంత మంది సిబ్బంది ఉన్నారని కలెక్టర్ అడిగి తెలుసుకు న్నారు. ఆరోగ్య కేంద్రంలో అందించే వైద్య సేవల రికార్డుల గురించి అడిగి రిజిష్టర్లను పరిశీలించారు. ప్రసవాల సంఖ్య, వ్యాక్సినేషన్, ఇమ్యూనైజేషన్ గురించి అడిగి వాటి నమోదు రిజిష్టర్లను తనిఖీ చేసారు. రిజిష్టర్లలలో ఎప్పటి రికార్డులను అప్పుడే నమోదు చేయాలని రిజిష్టర్లలలో ఖాళీలు ఉండకూడదని సూచించారు. జ్వరాలు ఎక్కువగా విస్తరిస్తున్న సందర్భంగా జ్వరంతో వచ్చే పేషంట్లకు తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టరు సూచించారు.

## సామాన్య, మధ్య తరగతి బాధలు తీర్చేది కాంగ్రెసే..



పెన్ పహాడ్, అక్టోబర్10 (తెలంగాణ కెరటం):గత 10 సంవత్సరాల పాలనలో బడుగు బలహీనవర్గాలకు ఏమాత్రం న్యాయం జరగలేదు అని భూస్వాములకు, రియాల ట్లర్లకు , పెద్ద పెద్ద వ్యాపారవేత్తలకు బిఙ్ఆర్ఎస్ ప్రభుత్వం పనులు చేసి పెట్టయని .నిరుపే ఎదలకు , మధ్యతరగతి సామాన్య ప్రజల కలలు నెరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ధర్మాపురం గ్రామ శాఖ, అధ్యక్షులు మనోహర్,మాజీ అధ్యక్షుడు గుండు వెంకన్న అన్నారు.గురువారం వారు తెలంగాణ కెరటం ప్రతినిధితో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భాద్యతలు తీసుకున్న రోజు నుండి రైతుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నారని ఒకే విడతగా 18 వేల కోట్ల రుణ మ్యాపి చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని వారు అన్నారు.రుణ మాఫీ కానీ వారు సంబంధిత అధికారులకు లేదా కలెక్టర్ కార్యాలయంలో వినతులు ఇవ్వాలని ఇచ్చిన వెంటనే హర్వులు అయిన వారికి వెంటనే రుణ మాపి చేస్తామని రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పారని అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గంటలకు అనుగుణంగా ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని అన్నారు. ఇప్పటికే చాలా హామీలని నెరవేర్చింది.

## త్రి శక్తి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కల్వకుంట్ల విద్యాసాగర్ రావు..



తెలంగాణా కెరటం :మెట్ పల్లి ప్రతినిధి, అక్టోబర్ 10బీ
కోరుట్ల నియోజకవర్గం మెట్ పల్లి పట్టణంలోని త్రిశక్తి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు కోరుట్ల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు " కల్వకుంట్ల విద్యాసాగర్ రావు "......అనంతరం మీడియా మిత్రులతో మాట్లాడుతూ పార్టీలతో సంబంధం లేకుండా కోరుట్ల నియోజకవర్గం ప్రజలందరరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ తల్లిని వేడుకున్నానని చెప్పారు,మరియు దసరా పండగా రోజు జమ్మి చెట్టుకి పూజలు చేసే క్రమంలో ప్రజలందరూ ఒక్క సరిగా ఎక్కువగా వచ్చి మీద పడటంతో అంతకు ముందు దశరా కు చాలా మందికి గాయాలయ్యాయని మల్లి అలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని చెప్పారు,ఆ కార్యక్రమానికి ప్రజలు, పోలీస్ డిపార్ట్మెంట్ వాళ్ళు సహకరించాలని కోరారు

## సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు నూతన ఇన్స్పెక్టర్

### బాధ్యతలు స్వీకరించిన యస్. వాసుదేవరావు



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి సిద్దిపేట కమిషనర్ రేట్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన ఇన్స్పెక్టర్ ఎస్ వాసు దేవరావు మాట్లాడుతూ ఎల్లవేళలా అందుబా టులో ఉండి ప్రజలకు సేవలు అంది స్తానని గంజాయి ఇతర మత్తుప దార్థా లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు, శాంతి భద్రతల పరిరక్షణ గురించి ప్రజలు ప్రజా ప్రతినిధులు సహకరించాలని ఇన్స్పెక్టర్ కోరారు.

## ఘనంగా అన్నదాన కార్యక్రమం



పెన్ పహాడ్, అక్టోబర్10 (తెలంగాణ కెరటం):
ధర్మా పురం గ్రామములో బుదవారం రాత్రి శ్రీ దుర్గా దేవి అమ్మవారి సమక్షంలో దొంగరి సైదులు, దొంగరి ఉపెందర్, దొంగరి అంజయ్య ముగ్గురు అన్నదమ్ముల జ్ఞాపకార్థం ఘనంగా వారి కుమారులు దొంగరి వంశి సమక్షంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు, పెద్దలు పాల్గొన్నారు. పూజారి సైదులు మాట్లాడుతూ.. వూరిలో ప్రతి ఒక్కరూ 11 రోజులు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి పూజలు అభిషేకాలు నిర్వహిస్తారని అన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్



తెలంగాణ కెరటం బచ్చన్నపేట మండలం అక్టోబర్ 10 బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలో తేలు నరసయ్య (90) అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యం చెప్పి వారికి 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్ పేద ప్రజలకు తనవంతుగా సాయం చేయడమే పనిగా పెట్టుకున్న కోడూరు శివకుమార్ గౌడ్ ను గ్రామస్తుల అభినందించారు

ఈ కార్యక్రమంలో మల్లా సిద్ధిరా ములు యాట రామచంద్రయ్య పిట్టల ఇస్తారి తెలు శ్రీనివాస్ తేలు కిష్టయ్య కుందారపు దశరథ నీరటి బైరయ్య కొమ్ము ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో మృతి చెందిన బాయిత కుటుంబానికి 5,000 రూపాయలు ఆర్థిక సాయం.

మెదక్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి అందజేశారు.



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 10:

మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియల గ్రామం అనారోగ్యంతో మృతి చెందిన మద్ది సిద్ధవకు మెదక్ నియోజకవర్గ బి.ఆర్.ఎస్ తిరుపతి రెడ్డి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్యామ్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ స్రవంతి రాజేందర్ గుప్తా, శ్రీశైలం రెడ్డి,బిక్షపతి,సాయి రెడ్డి,సుధాకర్ రెడ్డి, బైగిరి కుమార్, మద్ది ప్రభాకర్ వారికి అందజేశారు.వారి కుటుంబానికి అండ వీలుగా ఉంటానని అన్నారు.

## దుబ్బాకకు చేరుకున్న అడ్వాన్స్డ్ ఫైర్ ఇంజన్




దుబ్బాక:అక్టోబర్10,(తెలంగాణ కెరటం)

దుబ్బాక నుండి సుమారు ఆరు నెలల క్రితం సిద్దిపేటకు తరలించిన అడ్వాన్స్డ్ ఫైర్ ఇంజన్ ను జిల్లా ఫైర్ అధికారులు తిరిగి దుబ్బాకకు గురువారం రోజున పంపించారు.దుబ్బాకకు నూతన ఫైర్ ఇంజన్ కోసం గత ఆరు నెలలుగా దుబ్బాక డెవలప్మెంట్ ఫోరం సభ్యులు పలుమార్లు జిల్లా ఫైర్ అధికారులను కలిసి మాట్లాడి వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందని దుబ్బాక డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షుడు మాడబోయిన శ్రీకాంత్ తెలిపారు.మూడు రోజుల క్రితం సిద్దిపేటలో జిల్లా ఫైర్ ఆఫీసర్ ను కలిసి మాట్లాడి పరిస్థితి వివరించామన్నారు.అదేవిధంగా దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా వారు జిల్లా కలెక్టర్ తో మాట్లాడడం జరిగిందన్నారు.దుబ్బాకకు అడ్వాన్స్డ్ ఫైర్ ఇంజన్ ను పంపించిన డిఎఫ్ఓ కు దుబ్బాక డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షుడు మాడబోయిన శ్రీకాంత్ ధన్యవాదాలు తెలియజేశారు.అదేవిధంగా ఫైర్ ఇంజన్ తెప్పించడానికి సహకరించిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డికి, జిల్లా కలెక్టర్ కి దుబ్బాక డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షుడు మాడబోయిన శ్రీకాంత్ ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రముఖ పారిశ్రామిక వ్యాపారవేత టాటా దిగ్గజం రతన్ టాటాకు సంతాపం తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.



తెలంగాణ కెరటం అచ్చంపేట (అక్టోబర్ 10) దేశం గర్వించదగ్గ వ్యాపా రవేత్త, వ్యాపార విలు వలతో కొన్ని దశాబ్దాలుగా భారత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన టాటా గ్రూప్స్ అధినేత, సమాజ సేవకుడు, పద్మ విభూషణ్ శ్రీ రతన్ టాటా మరణం పట్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ తరపున డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గురువారం ఒక ప్రకటనలో సంతాపం తెలియజేశారు.వారి కుటుంబ సభ్యులకు, స్నేహితులకు మరియు శ్రేయోభిలాషులకు , తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తున్న మండల పార్టీ అధ్యక్షులు కొత్త నాగేశ్వరరావు.



తెలంగాణ కెరటం అచ్చంపేట (అక్టోబర్ 10):ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు రాష్ట్ర పార్టీ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాస్ రావు సూచనల మేరకు.లింగాల మండలం లోని మానాజీపేట్, వల్లభాపూర్, రాంపూర్, బాకారం, దత్తారం గ్రామాలలో గ్రామానికి 5 మంది సభ్యులతో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు గురువారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కొత్త నాగేశ్వరరావు మాట్లాడుతూప్రజలకు, ప్రభుత్వానికి మధ్య పార్టీ తరపున వారధిగా పని చేసేందుకు 'ఇందిరమ్మ కమిటీలను' కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేస్తుందని,ప్రతి గ్రామంలో ఐదు మంది సభ్యులతో ఈ కమిటీలను నియమించాలని నిర్ణయించినట్లు తెలిపారు.మహిళలు, సామాజిక వర్గాల సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని సభ్యులను నియమించనున్నట్లు పార్టీ నేతలు వెల్లడించారు.ఆరు గ్యారంటీల అమలు, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూసుకునే బాధ్యతలను ఇందిరమ్మ కమిటీలకు అప్పగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ మహిళ అధ్యక్షురాలు ఇందిరమ్మ, రాయవరం మాజీ సర్పంచ్ మల్లయ్య, రాజు నాయక్, చెంచేటి శివ, వినోద్ కుమార్, ఎన్ ఎస్ యుఐ మండల అధ్యక్షులు సాయి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యం సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



తెలంగాణ కెరటం అచ్చంపేట (అక్టోబర్ 10):అచ్చంపేట పట్టణంలోని 18 వార్డ్ కీ చెందిన ఎండి నిరంజన్ (బేకరి) ఇటీవలనే చనిపోయిన విషయం తెలుసుకొని, వారి దినాల సందర్భంగా దినాలు చేసుకోవడానికి అచ్చంపేట ఎమ్మెల్యే డా, వంశీ కృష్ణ ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ నాయకులు 50 కిలోల బియ్యం ఆ కుటుంబానికి సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు, అచ్చంపేట టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు తిరుపతయ్య గౌడ్ఐ ఎన్ టి యు సి అచ్చంపేట టౌన్ అధ్యక్షులు ఎండి గౌస్ పాషా, టౌన్ ఉపాధ్యక్షులు విష్ణు, టౌన్ కోశాధికారి అమీర్, టౌన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇసాక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్, సుధాకర్, నవీన్, సత్యనారి, శేఖర్, రాజు, శ్రీకాంత్, మహేష్ తది తరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి




తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి అక్టోబర్10:

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేసిన పరిస్థితి లేదని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పేర్కొన్నారు. సకాలంలో రైతుబంధు అందించకుండా రుణమాఫీకి అనేక షరతులు పెట్టి రైతులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా చేర్యాల మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్లారెడ్ట్ మాట్లాడారు. రాష్ట్ర పండుగలను చిన్నచూపు చూస్తూ నేడు బతుకమ్మ జరుపుకుంటున్న మహిళలకు కానుకలు ఇస్తామని ఆశ చూపి మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. రైతు రుణమాఫీ విషయంలో షరతులు పెట్టి సకాలంలో రైతు బంధు ఇవ్వడంలో కూడా ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ఇప్పటికైనా ప్రభుతం తీరు మార్చుకొని ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. దసరా పండుగ తర్వాత ప్రజల్ని ఏకం చేసి సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు ఉదృతం చేస్తామని మల్లారెడ్డి హెచ్చరించారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపెల్లి సత్తిరెడ్డి,చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు, రాళ్లబండి భాస్కర్,బోయిని మల్లేశం తదితరులు పాల్గొన్నారు..

## అర్ధరాత్రి నీటి సమస్య తీర్చుట

- రామయంపేట్ మున్సిపాలిటీ ఒకటో వార్డులో
- సాయంత్రం మోటర్ కాలిపోగా మరమ్మత్తులు చేశారు.
- మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్.




తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 10:బతుకమ్మ పండుగ సందర్భంగా రామాయంపేట మున్సిపాలిటీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ బుధవారం అర్ధరాత్రి గురువారం ఉదయం ఒకటో వార్డులో నీటి సమస్య తీర్చుటకు గాను మోటారు సమకూర్చి మున్సిపల్ వాటర్ సప్లై సిబ్బంది విద్యుత్ సిబ్బంది ద్వారా రాత్రి లోపు దించడం పూర్తి కావాలని సిబ్బందికి తెలియజేశారు.

## మెదక్ జిల్లా అక్కాచెల్లెళ్లందరకీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు.

- బతుకమ్మ తెలంగాణకు ప్రత్యేకం.
- మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మదేవేందర్ రెడ్డి.



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 10:

బతుకమ్మ తెలంగాణకు ప్రత్యేకం తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.దేశంలో పూలను పూజించే,ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అన్నారు. అలాంటి గొప్ప సంస్కృతి మన తెలంగాణలోఉందన్నారు.పూలను పూజించి,ప్రకృతిని ఆరాధించి, పసుపు ముద్దను చేసి,నిండు మనస్సుతో గౌరమ్మను కొలిచే నిండైన మన బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు. తొమ్మిది రోజులపాటు తీరొక్క పూలతో ఆడబిడ్డలు గొప్పగా జరుపుకొంటారన్నారు.

## బిజెపిసభ్యత్వం కార్యక్రమం విజయవంతం.





తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 10:

మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీలో బిజెపిసభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజలు, యువకులు స్వచ్ఛందంగా క్యాంపు వద్దకు వచ్చి బిజెపి సభ్యత్వాన్ని తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజలు వారి మాటల్లో భారతీయ జనతా పార్టీ మంచి పార్టీ అని దానికి నాయకత్వం దేశంలో నరేంద్ర మోడీ గారు ఉండటంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలని,

నీతివంతమైన నిజాయితీ గల నాయకులు భారతీయ జనతా పార్టీలో ఉంటారని, అటల్ బీహారీ వాజ్ పాయ్, లాల్ కృష్ణ అద్వానీ,బండి సంజయ్ వంటి వాళ్లు పార్టీ ఎదుగుదలకు ఎంతో కృషి చేస్తారని అలాగే కార్యకర్తలు కూడా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి మరింత తీసుకుపోతే పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తదని కొందరు పెద్దలు క్యాంపు వద్ద మాట్లాడడం జరిగింది.

ఈ కార్యక్రమానికి నిజాంపేట జడ్పిటిసి పంజ.విజయ్ కుమార్ రావడం జరిగింది. బిజెపి పట్టణ అధ్యక్షుడు,భానుచందర్,బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# కళాశాల విద్యార్థులు తరగతులకు హాజరయ్యే విధంగా మోటివేషనల్ తరగతులు నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10: గురువారం రోజున జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత సంవత్సరం జిల్లాలో ఇంటర్మీడియట్ తరగతులలో ఉత్తీర్ణత శాతం రాష్ట్రంలో చివరి స్థానంలో ఉందని, ఈ సంవత్సరం ఉత్తీర్ణత శాతం చాలా పెంచాలని, అందుకు ముందస్తు ప్రణాళికలతో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు క్లాస్ లకు తప్పని సరిగా హాజరయ్యే విధంగా విద్యార్థులను ప్రోత్సహించాలని తెలిపారు. మోటి వేషనల్ సినిమాలను ప్రదర్శించాలని సూచించారు. ప్రతీ నెల పేరెంట్స్ సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. తరగతి గదిలో బోధన విషయాలతో పాటు, నోట్స్ ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు పరీక్షలు సన్నద్దులు కావడానికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు. కొన్ని కళాశాలల్లో తక్కువ ఉత్తీర్ణత శాతం ఉందని, అట్టి కళాశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించి బోధన అధించాలని తెలిపారు. విద్యార్థుల హాజరు విషయంలో ఆయా సబ్ కలెక్టర్, ఆర్డీఓ ల సహకారం తీసుకోవాలని సూచించారు. సబ్ కలెక్టర్, ఆర్డీఓ లు కళాశా లలను విజిట్ చేయాలని తెలుపడం జరుగు తుందని అన్నారు. ఐ.ఐ.టీ. లో అడ్మిషన్స్ పొందే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని అన్నారు. ఆర్టీసీ బస్సుల విషయం ఆర్టీసీ రీజనల్ మేనేజర్ తో మాట్లాడతానని తెలిపారు. వచ్చే రోజుల్లో తన పర్యటనలలో జూనియర్ కళాశాల లను తనిఖీ చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రిన్సిపల్స్ మాట్లాడుతూ, విద్యార్థులు అడ్మిషన్స్ తీసుకోవడం వరకు మాత్రమే జరుగుతున్నదని, తర్వాత క్లాస్ లకు హాజరు కావడం లేదని, పొలం పనులకు, ట్రాక్టర్స్ నడపడానికి, ఇతర పనులకు వెళుతున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చే విద్యార్థులకు ఆర్.టీ.సి. బస్సుల సౌకర్యం సరిగా లేదని, కళాశాలలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు తరగతులు నిర్వహిస్తామని, సాయంత్రం 4 గంటల తరువాత బస్సులు లేకపోవడం వలన విద్యార్థులు 3 గంటలకు వెళ్లి పోతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి సలాం, కళాశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరి చేయించాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు వినతి



తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి, అక్టోబర్ 10 :
మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరి చేయించాలని కోరుతూ, గురువారం రోజున బీజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి గుగ్గిళ్ల గ్రామ వాస్తవ్యులు ఎన్వీ సుభాష్ ఆధ్వర్యంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ను, కరీంనగర్ లోని మహాశక్తి ఆలయం లో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి నిధుల మంజూరికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పంతంగి వెంకటేష్ గౌడ్, చెప్యాల సంతోష్ కుమార్, చెప్యాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుడు అనారోగ్యంతో మృతి ఖేడ్




తెలంగాణ కెరటం నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి 10 అక్టోబర్
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ గత 30 సంవత్సరాలుగా నారాయణఖేడ్ గ్రామపంచాయతీ నుండి మున్సిపల్ ఏర్పడే వరకు పనిచేసిన కార్మికుడికి ప్రభుత్వం ఆదుకోవాలి ఏఐటియుసి జిల్లా నాయకులు చిరంజీవినారాయణఖేడ్ మున్సిపల్ పనిచేసిన కార్మికుడికి ఆదుకోవాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం అవకాశం కల్పించాలని ఏఐటీయూసీ డిమాండ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నారాయణఖేడ్ గ్రామపంచాయతీ ఏర్పడి నుండి మున్సిపల్ ఏర్పడే వరకు అనేక పనులు చేపట్టిన సాయిల్ కుటుంబాన్ని ఆదుకోవాలని ఏఐటీయూసీ నాయకులు చిరంజీవి ఒక ప్రకటన తెలిపారు ఈ సందర్భంగా వారు నిన్న రాత్రి మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారికి ఇప్పటివరకు ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యాలు ప్రభుత్వం కల్పించారు సందర్భంగా కొన్ని రోజుల క్రితం ఏజీ ఎక్కువైందని సందర్భంగా వారిని తొలగించడం జరిగింది అయినా ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో నాయకుల అశోక్ మున్సిపల్ కార్మికులు రవి నాగన్న సాయిలు కుమార్ అంజయ్య నారాయణ అంబయ్య పెద్దలు పాల్గొన్నారు

## ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 09 : దుర్గామాత ఆశీస్సులు ఎల్లవేళలా కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు ఉండాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల మండలంలోని జోగినపల్లి, పైడిమడుగు, మాదాపూర్ గ్రామాలలో దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ప్రతిష్టించిన అమ్మ వారి మండపాలలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండేలా దీవించాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏనుగు బల్వంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆసిరెడ్డి రాజేశం, చేపూరి కృష్ణారెడ్డి, పడాల లచ్చన్న, బిట్కు సహదేవ్, సైదు గంగాధర్, రాజకుమార్, శ్రీనివాస్, అంబేద్కర్ రాజేష్, శ్రీను, మరిపల్లి జనార్ధన్ నక్క నరసయ్య నాయిని ప్రసాద్ వాసం రాజేష్ ఆసిరెడ్డి, చందు, మేళ్ల కొమురయ్య దాసరి రాజం ఇమ్మడి మల్లేశం బండి తిరుపతి, గరిపెల్లి గంగాధర్, మిట్టపల్లి తిరుపతి, ఒల్లెపురాజం, అబిద్ పాషా తదితరులు ఉన్నారు.

## మనిషిలో దైవాన్ని గుర్తించి మానవత్వాన్ని నెలకొల్పి ఎందరో యువకులకు ఆదర్శంగా నిలిచారు



తెలంగాణ కెరటం భీంగల్ ప్రతినిధి అక్టోబర్ 10:భీంగల్ పట్టణానికి చెందిన ఫాహీం కుటుంబం గత కొన్ని సంవత్సరాలుగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు ఈ విషయం తెలుసుకున్న నిజామాబాద్ జిల్లా (ఎన్ఎస్ యుఐ)ఉపాధ్యాక్షుడు సయ్యద్ రెహమాన్, బొజ్జ రాజు,పుప్పాల విశాల్ దృష్టికి వెళ్ళడంతో వెంటనే స్పందించి నెల రోజులు సరిపోయేంత సరుకులు, 2650 రూపాయలు తో పాటు 26కేజీ బియ్యం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అభి,అభినవ్, రుమాన్ , చందు,సిద్దు, అరవింద్ పాల్గొన్నారు. ఈ విషయం తెలుసు కున్న యువకులు అభినందనలు తెలిపారు.దమనిషిలో దైవాన్ని గుర్తించి మానవత్వాన్ని నెలకొల్పి ఎందరో యువకులకు ఆదర్శంగా నిలిచారు.

## ఉపాధ్యాయులుగా ఎంపికైన అభ్యర్థులకు సన్మానం




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 09 : నూతనంగా ఉపాధ్యాయులుగా ఎంపికైన అభ్యర్థులను కోరుట్ల పట్టణంలోని ఆదర్శ యువసేవా అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. డీఎస్సీ 2024 లో జగిత్యాల జిల్లాలో పలు విభాగాల్లో ఎంపికైన అభ్యర్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు అజ్మత్ ఆలీ మాట్లాడుతూ డాక్టర్ దార సుమన్ లాంగ్వేజ్ పండిట్ తెలుగు, మామిడిపల్లి రామకృష్ణ ఎస్సే సోషల్ సైన్స్ ఎంపిక కావడం ఎంతో గర్వకారణమని, వీరు ఎంతో శ్రద్ధాసక్తులతో చదివి జగిత్యాల జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు వీరిని ప్రశంసించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి ఎంఏ ముసవీర్ మాట్లాడుతూ విద్య ఉంటే సమాజంలో గుర్తింపు ఉంటుందని, కృషి చేస్తే తప్పకుండా ఫలితం దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ లెక్చరర్ లైబ్రేరియన్ విభాగం తోపారపు రమేష్ మాట్లాడుతూ వీరు నేటి యువతకు ఆదర్శంగా ఉంటారని పేర్కొన్నారు. బయాలజీ సైన్స్ టీచర్ మిట్టపల్లి విజయ్ కుమార్ మాట్లాడుతూ కృషి ఉంటే సాధించలేనిది ఏమీ లేదని పేర్కొన్నారు. చెన్న రాజశేఖర్ ఎస్జిటి మాట్లాడుతూ మిత్రులు ఉద్యోగం సంపాదించడం చాలా సంతోషకరమని చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. సన్మాన గ్రహీతలు డాక్టర్ దార సుమన్ మాట్లాడుతూ తన కోసం కాకుండా ఇతరుల కోసం కష్టపడేటువంటి ఉన్నతమైన విలువలతో స్థాపించబడిన ఆదర్శ యువసేవ అసోసియేషన్ తాను విజయం సాధించడంలో కృషి చేసిన మిత్రులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఇష్టంతో కష్టపడితే విజయం సాధించడం సులువుతుందన్నారు. ఇంతటితో ఆగిపోకుండా, మరింత ముందుకెళ్లాల కష్టపడుతూ భవిష్యత్తులో డిగ్రీ లెక్చరర్, యూనివర్సిటీ స్థాయి ఉద్యోగాలు సాధించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. మరో సన్మాన గ్రహీత మామిడిపల్లి రామకృష్ణ మాట్లాడుతూ ఎంతో శ్రమించిన ఉద్యోగం చాలా సార్లు దగ్గరికి వచ్చి చేజారిపోయినప్పుడు మొక్కవోని దీక్షతో పోరడుతూ, ఈసారి గట్టి ప్రయత్నం చేసి జిల్లాలోనే ఉత్తమ ప్రతిభ కనబరిచి 2024 డీఎస్సీలో తనకు విజయం సాధించడం ఆనందకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాచర్ల సుమన్, సయ్యద్, మజార్ తదితరులు పాల్గొన్నారు.

## 7.73 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత


ఏఎస్ఐ ఆంజనేయులు




తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి, నారాయణపేట జిల్లా కేంద్రంలో భీమప్ప %ం /శీ% శరణప్ప సొంత ఊరు కర్ణాటక రాష్ట్రం, గుల్బర్గా, మద్కల్ గ్రామానికి చెందిన వ్యక్తి గోపాల్పేట్ కాలనీ నారాయణపేట టౌన్ లోని రేకుల షెడ్డులో పిడిఎస్ రైస్ అక్రమంగా నిల్వ ఉంచినందున టాస్క్ ఫోర్స్, నారాయణపేట పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి 16 పీడీఎస్ రైస్ బాగ్స్, 7.73 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి డిటి కాలప్ప తో పంచనామ అనంతరం భీమప్ప పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచిన, రవాణా చేసిన, ఎవరికైనా అమ్మిన అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏఎస్ఐ హెచ్చరించారు.

# సమాచార హక్కు చట్టం వారోత్సవాలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి.

నరసింహ సమాచార హక్కు చట్టం 2005 కార్యకర్త,



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి, సమాచార హక్కు చట్టం 2005 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సమాచార హక్కు చట్టం 2005 వారోత్సవాలను అక్టోబర్ 12 నుండి 19 వరకు ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని నారాయణ పేట జిల్లాలో అధికారికంగా సహా చట్టం వారోత్సవాలను జరపాలని జిల్లా ప్రజలకు అన్ని శాఖల అధికారులకు స.హ. చట్టంపై అవగాహన కల్పించాలని1. నారాయణ పేట జిల్లాలో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో స.హ. చట్టం 2005 సెక్షన్ 2(హెచ్) ప్రకారం అధికార యంత్రాంగం సూచిక బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి అందులో పౌర సమాచార అధికారుల పేర్లు మార్పులు చేరుకులను ఎప్పటికప్పుడు నమోదు చేయాలి 2. నారాయణ పేట జిల్లాలో స.హ. చట్టం సెక్షన్ 4(1)బి ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో 17 అంశాల స్వచ్ఛంద సమాచారం వెల్లడించేలా చేయాలి.3. నారాయణ పేట జిల్లాలో స.హ. చట్టం 2005 ఆర్టిఐ జిల్లా కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేయాలి. ఈ కమిటీలు ఇద్దరు ఆర్టిఐ కార్యకర్తలను సభ్యులుగా నియమించాలి. 4. నారాయణ పేట జిల్లాలోని గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు గల అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు స.హ చట్టం 2005 పై 3 నెలలకు ఒకసారి శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని తెలిపారు.

## జిల్లాలో కేటగిరీలలో నియామకమైన ఉపాధ్యాయులు 11వ తేదీ జిల్లా విద్యాధికారి కార్యాలయంలో రిపోర్ట్ చేయాలి.

తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 10: డీఎస్సీ 2024 నియామకాలలో మెదక్ జిల్లాలో వివిధ కేటగిరీలలో నియామకమైన వారు 11%ష్ట్ర% అక్టోబర్ 2024 నాడు మెదక్ జిల్లా విద్యాధికారి కార్యాలయంలో రిపోర్టు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారి ఆదేశానుసారం డీఎస్సీ 2024 నియామకాలలో మెదక్ జిల్లాలో వివిధ కేటగిరీలలో నియామకమై 10అక్టోబర్ 2024 నాడు అభ్యర్థులందరూ 11 అక్టోబర్ 2024 ( శుక్రవారం ) నాడు ఉదయం 10 గంటలకు మెదక్ జిల్లా విద్యాధికారి కార్యాలయంలో తప్పని సరిగా రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ ను సన్మానించిన వాల్మీకి సంఘం నాయకులు,



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి, నారాయణ పేట్ పట్టణంలో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ "డైరెక్టర్గ "గా వాల్మీకి కులానికి చెందిన శ్రీ బోయ శరణప్ప ను "ఎమ్మెల్యే " శ్రీమతి డా " చిట్టెం పర్ణిక రెడ్డి నియమించడం జరిగింది నారాయణపేట పట్టణ వాల్మీకి సంఘం కమిటీ సభ్యులు కలసి శ్రీ బోయ శరణప్ప న్ని ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వాల్మీకి సంఘం పట్టణ అధ్యక్షులు బోయ లక్ష్మ ణ్ పట్టణ ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్
బోయ రమేష్ మాజీ కౌన్సిలర్ బోయ కథలప్ప టీచర్ బోయ హెూటల్ వెంకటప్ప బోయ అంజి టై బజార్ శేఖర్ హుసేనప్ప రవి కుమార్ బోయ మహేష్బోయ ఆనంద్ సతీష్ కమల్ నర్సింహా బాలప్ప శ్రీ సాయి ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు

## రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీని. పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.







తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లా
ప్రధాన ప్రతినిధి అక్టోబర్ 10:గురువారం రామాయణపేట క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీని సంబంధిత తాసిల్దార్ రజనీతో కలసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలో మిషన్ భగీరథ నీటి సరఫరా సరిగా వస్తుందా లేదా ఎంతమందికి ఇండ్లు మంజూరైనవి లబ్ధిదారుల ఇండ్లలో నివాసం ఉంటున్నారా లేదా, ఇంకా ఎన్ని ఇండ్లు ఖాళీగా ఉన్నవి అనే విషయాలను సంబంధిత తాసిల్దార్ అడిగి తెలుసుకున్నారు.డబల్ బెడ్ రూమ్ ఇండ్లు 250 లబ్ధిదారులకు కేటాయించడం జరిగిందని వారు నివాసం ఉంటున్నారనిఇంకను 55 ఇండ్లు ఖాళీగా ఉన్నవని,డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలో అన్ని సౌకర్యాలు సమర్థవంతంగా అమలవుతున్నాయని తాసిల్దార్ రజని కలెక్టర్కు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూముల లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్) సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి కలెక్టర్.

- సర్వే ప్రక్రియకు సంబంధించిన సమగ్ర పత్రాలతో లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలి.
- డిసెంబర్ లోగా జిల్లావ్యాప్తంగా సంబంధించిన ఎల్ఆర్ఎస్ సర్వే ప్రక్రియను పూర్తిచేయాలి.
- మున్సిపల్, రెవెన్యూ, నీటిపారుదల అధికారులు సమన్వయంతో పని చేయాలి.
- ప్రతి దరఖాస్తుదారునికి ఫోన్ కాల్ ద్వారా సమాచారం అందించాలి.
- ప్రతి సర్వే నంబర్ ను క్షేత్రస్థాయి పరిశీలన చేయాలి.
- ప్రతి దరఖాస్తుదారుడు తమతోపాటు లేఅవుట్ మ్యాప్ రిజిస్టర్ డాక్యుమెంట్,ఈసీ తీసుకుని వెళ్లి అధికారులకు సహకరించాలి.
- క్షేత్రస్థాయి పరిశీలన కోసం స్పందించిన దరఖాస్తు దారుల వివరాలను వార్డు ఆఫీస్ కి పంపాలి.
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.









తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 10:భూముల లేఅవుట్ క్రమబద్ధీకరణకు సంబంధించి దాఖలైన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.
గురువారం రామాయణపేట మున్సిపాలిటీ పరిధిలో ఎల్ఆర్ఎస్ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించుకొ ,దరఖాస్తుల వివరాలను ఆన్లైన్లో సక్రమంగా నమోదు చేయాలన్నారు.వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే ముందు అవి ప్రైవేటు స్థలమేనా (లేక) ప్రభుత్వ స్థలమా అనేది నిర్ధారించుక వాలన్నారు. క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లడానికి ముందే దరఖాస్తు దారులకు సమాచారం అందిస్తే,వారు ప్లాట్ స్థలంలో అందుబాటులో ఉంటారన్నారు.ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. కలెక్టరేట్ లో,ఆర్డీఓ కార్యాలయం లో ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలన్నారు మెదక్ జిల్లాకు సంబంధించి (27,725) అప్లికేషన్ లు వచ్చాయని, ఇందులో 437 అప్లికేషన్ లకు చెందిన సర్వే పూర్తయ్యిందని, మొత్తం ఎల్ఆర్ఎస్ ప్రక్రియ డిసెంబర్ లోగా పూర్తికావాలని సూచించారు.ఏ సర్వే నంబర్ కు ఎక్కువ అప్లికేషన్ లు ఉంటాయో ముందుగా వాటిని వేరు చేసి అక్కడికి మున్సిపల్, ఇరిగేషన్, రెవిన్యూ బృందం అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి, పరిశీలించాలన్నారు.అలాగే ఎల్ఆర్ఎస్ కు వచ్చిన సర్వే నంబర్ లన్నీ క్రమ పద్ధతిలో ట్రాకింగ్ షీట్ ఒకటి పెట్టుకొని, ఎంత మంది దరఖాస్తుదారులు స్పందించారు, బృంద సందర్శన ఎప్పుడు అయ్యింది, పేమెంట్ అయ్యిందా? లేదా? తదితర వివరాలన్నీ ఎప్పటికప్పుడు ఆ ట్రాకింగ్ షీట్ లో నమోదు చేసుకుంటేనే ప్రతి రోజూ ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పర్యవేక్షణ పక్కాగా జరిగి, ఎల్ఆర్ఎస్ పూర్తవ్వడానికి దోహదపడుతుందన్నారు.
ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రామాయంపేట తాసిల్దార్ రజని, మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మనసున్న మహారాజు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

రక్త గాయాలతో పడి ఉన్న యువకులను తన వాహనంలో ఆసుపత్రికి తరలించిన మహనీయుడు

మరోసారి మానవత్వం చాటుకున్న గొప్ప వ్యక్తి





తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి, నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లో మక్తల్ ఎమ్మెల్యే మరొకసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు, ుక్తల్ చెరువు సమీపంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బోందల్ కుంట గ్రామానికి చెందిన ప్రవీణ్ రక్త గాయాలతో స్పృహ తప్పి పడి ఉన్నారు. హైదరాబాద్ నుండి మక్తల్ కు వస్తున్నా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి విషయాన్నీ గమనించి రక్త గాయాలతో స్పృహ తప్పి పడి ఉన్న వ్యక్తిని తన వాహనంలో ఎక్కించుకొని మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య చికిత్సలను నిర్వహించాలని వైద్యులను ఆదేశించారు
. ప్రతినిత్యం ప్రజాసేవలో మమేకమై ముందుకు సాగుతున్న మన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ మానవత్వం చాటుకుంటున్నారు.లిఅటుగా వెళ్లే వాహనదారులు ఏ ప్రమాదం జరిగిన అనుకోకుండా ఎమ్మెల్యే అటుగా ఆయన వెళ్తున్నారంటే స్వయంగా తన వాహనంలో తరలించడం చాలా సంతోషకరమని ఇలాంటి వ్యక్తులు నోటికి కోటికి ఒకరు ఉంటారని ప్రజలు అంటున్నారు,

## బతుకమ్మ పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ పండుగ.

తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.





తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 10:తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యునియన్ రాష్ట్ర అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు.దేశంలో పూలను పూజించే,ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అన్నారు. అలాంటి గొప్ప సంస్కృతి మన తెలంగాణలో ఉందన్నారు.
పూలను పూజించి, ప్రకృతిని ఆరాధించి,పసుపు ముద్దను చేసి,నిండు మనస్సుతో గౌరమ్మను కొలిచే నిండైన మన బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు. తొమ్మిది రోజులపాటు తీరొక్క
లపూలతో ఆడబిడ్డలు గొప్పగా జరుపుకొంటారన్నారు.పోచారం గ్రామం లో బతుకమ్మ పండగ కార్యక్రమం లో పాల్గొన్న డాక్టర్ సృజన రెడ్డి.

# ఎల్.ఆర్.ఎస్. సర్వే ను పక్కాగా నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్






తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10: గురువారం రోజున పిట్లం మండల కేంద్రంలో కొనసాగుతున్న ఎల్.ఆర్.ఎస్. తీరును కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తూ, రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఏ.ఎన్.సి. సెంటర్ రిజిస్టర్ లను పరిశీలించారు. స్టార్స్ ను తనిఖీ చేస్తూ మందులను సక్రమంగా పంపిణీ చేయాలని, పనికిరాని ఎక్విప్మెంట్ లను తీసివేయాలన్నారు. లాబరేటరీ లో చేస్తున్న పరీక్షలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో టాయిలెట్స్ లేని కారణంగా సిబ్బందికి ఇబ్బందులు కలుగుతున్నాయని డాక్టర్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం లోని ప్రజా పాలన కేంద్రాన్ని కలెక్టర్పరిశీలించారు. అనంతరం డంపింగ్ యార్డ్ ను పరిశీలించి నిర్వహణ సరిగా లేదని, ఇంటింటి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించి సెగ్రిగేషన్ చేయాలన్నారు. డంపింగ్ యార్డ్ నిర్వహణ సక్రమంగా లేనందున ఏం. పి. ఒ., పంచాయతీ కార్యదర్శి లకు నోటీసు జారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. రవీంద్ర కుమార్, డా. విజయ లక్ష్మి, మండల పరిషత్ అధికారి వి.కమలాకర్, తహసీల్దార్ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతవరణం లో పండగలు జరుపుకోవాలి దర్మపురి సి ఐ రాంనర్సింహరెడ్డి



తెలంగాణ కెరటం అక్టోబర్ 10 దర్మపురి నియ్మెజక వర్గ ప్రథినిది బతుకమ్మ పండగ దసర పండగ ప్రశాంతమైనా వాతవర్ణంలో జరుపుకోవాలని జగిత్యాల జిల్లా దర్మపురి సి ఐ రాంనర్సింహరెడ్డి పేర్కోన్నారు గురువారం జగిత్యాల జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మెరకు దర్మపురి సర్కిల్ పరిదిలోని అన్ని పోలీస్ స్టెషన్ లండ్లను సందర్శించినా దర్మపురి సి ఐ రాంనర్సింహరెడ్డి అనంతరం స్తానిక వెల్గటూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు ఈ సందర్బంగా ఎస్ ఐ ఉమసాగర్ తో కలిసి మిడియా సమవేశంలో సి ఐ రాంనర్సింహరెడ్డి మాట్లాడుతు వెల్గటూర్ ఎండపల్లి మండలాల పరిదిలోని అన్ని గ్రామాలలో బతుకమ్మ పండగ దసర పండగలు ప్రశాంత వాతవర్ణంలో జరుపుకోవాలని ఏలాంటి అవాంచనీయ్య సంఘటనలు జరుగరాదని తెలిపారు ముఖ్యంగ బతుకమ్మ ఆడుతున్న మహిళల వద్దకు బైక్ పై వెల్లడం టీజింగ్ కు పాల్పడడం ఇలాంటివి జరుగకుండ ప్రశాంతవాతవర్ణంలో బతుకమ్మ పండగ జరుపుకునె విదంగా స్తానిక పోలీస్ వారు చర్యలు తీసుకుంటారని ఇదె కాకుండ జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ అదేశాలతో ఏఆర్ పోలీస్ ఆర్మీడ్ పోలీస్ లను బందోబస్తుకు పంపించారని అదెవిదంగా దసర పండగ కూడ గొడవలు జరుగకుండ ప్రశాంత వాతవర్ణంలో జరుపుకునేందుకు పోలీస్ శాఖా తగుచర్యలు తీసుకున్నదని పేర్కోన్నారు మైసశూర మర్ధిని సమయంలో ఏలాంటి అవాంచనీయమైన సంఘటనలు జరుగకుండ జమ్మిచెట్టు వద్ద గొడవలు జరుగకుండ తగు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు ఈ సందర్బంగా దర్మపురి సర్కిల్ పరిదిలోని అన్ని గ్రామాల ప్రజలకు బతుకమ్మ దసర శు బాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎస్ ఐ శ్రీనువాస్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు

# బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం మెదక్ లో ఘనంగా నిర్వహించారు.

**మెదక్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్ ఆధ్వర్యంలో రాందాస్ చౌరస్తాలో నిర్వహించారు.**






తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 10:భారతీయ జనతా పార్టీ బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా నేడు మెదక్ జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గందిమల్ల ఆనంద్ గౌడ్ పాల్గొన్నారు.మెదక్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్ ఆధ్వర్యంలో రాందాస్ చౌరస్తా వద్ద సభ్యత్వ కౌంటర్ ను ప్రారంభించిన ఆనంద్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1952 భారతీయ జనతా పార్టీ మాతృ సంస్థ అయిన జన సంగ్ 1952 ఏర్పాటు చేసిన శ్యామ ప్రసాద్ ముఖర్జీ 1953లో కాశ్మీర్ జైల్లో మరణించిన తర్వాత జన్ సంగ్ పార్టీ 24 సంవత్సరాలు కొనసాగినప్పటికీ ఏ రాష్ట్రంలో కూడా చెప్పుకోదగ్గ విజయాలు సాధించలేదు మొదటి సార్వత్రిక ఎన్నికల్లో జనసంగ్ కేవలం మూడు స్థానాలు మాత్రమే పొందినప్పటికీ క్రమంగా పుంజుకుంటూ భారత జాతీయ ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన భారత జాతీయ కాంగ్రెస్ కు గట్టి పోటీ ఇవ్వలేక పోయింది అయినప్పటికీ అటల్ బిహారీ వాజ్ పెయి లాల్ కృష్ణ అద్వానీ లతో 1980 ఏప్రిల్ 6 న భారతీయ జనతా పార్టీ. నీ స్థాపించి ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఆనాటి ఇందిరాగాంధీ హత్య వల్ల కేవలము అప్పటి ఉమ్మడి రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో ఒకటి గుజరాత్ లో ఒకటి గెలుచుకున్న బిజెపి లాల్ కృష్ణ అద్వానీ చేపట్టిన రథయాత్ర ఫలితంగా 1989లో 88 సీట్లు గెలుచుకుని..ఆనాటి జనతా ప్రభుత్వానికి మద్దతునిచ్చి బిజెపి క్రమముగా పుంజుకుని ఈరోజు ప్రపంచ స్థాయిని ప్రశ్నించే దిశగా పయనిస్తున్నటువంటి భారతీయ జనతా పార్టీని ప్రతి ఒక్క సామాన్యుడు యువతి యువకులు,ఆదరించడం గిన్నిస్ రికార్డును బిజెపి వశపరచుకోవడం ఈ దేశ సార్వభౌమత్వానికి భారతీయులు అండగా నిలుస్తారని చెప్పడానికి నిదర్శనం అన్నారు.భారతీయ జనతా పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం పనిచేస్తుందని ప్రతి సామాన్యునికి. కూడా ప్రభుత్వ పథకాలు అందటమే నరేంద్ర మోడీ గారి లక్ష్యం అని సామాన్యుడు సైతం కేంద్ర మంత్రులు ఉన్నత పదవులు. చేపట్టేది ..భారతీయ జనతా పార్టీలో మాత్రమేనని అన్నార ు.ఓబీసీలకు పెద్దపీట వేసిన తొలి బీసీ నాయకుడు నరేంద్ర మోడీ అని ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని కోరారు. భారతీయ జనతా పార్టీ మెదక్ పట్టణంలో సభ్యత్వ నమోదు కోసం ఏర్పాటు చేయగా 580 మంది వరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవడం ఆనందదా యకమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్.ఎంఎల్ ఎన్ రెడ్డి.బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్ గౌడ్, కిసాన్ మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షుడు బై%శీ%డ్ల సత్యనారాయణ, మెదక్ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, సన్నీ, శ్రీనాథ్,నితీష్, కుమార్,చిరంజీవి, సర్దన శ్రీనివాస్,శివ భాను,రోహిత్,రాజు, బంటి,బీజేపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.


# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

**జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు.**











తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 10:వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఎస్పీ సతీమణి అరుణ,జిల్లా అదనపు ఎస్పీఅడ్మిన్ మహేందర్ ఉత్సవంగా పాల్గొన్న మహిళా పోలీస్ అధికారులు సిబ్బంది మరియు పోలీస్ అధికారులు మరియు సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలలో కోలాటలు మరియు బతుకమ్మఆడి అందరిలో ఉత్సవాన్ని నింపారు.పోలీస్ ప్రదాన కార్యాలయంలో పోలీస్ రక్షా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు జిల్లా ఎస్పీఉదయ్ కుమార్ రెడ్డిపాల్గొన్నారు.నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జిల్లా పోలీస్ శాఖలో పని చేసే మహిళా అధికారులు మరియు సిబ్బంది మరియు కుటుంబసభ్యులు ఈ బతుకమ్మ వేడుకకు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పోలీసువారి కుటుంబ సభ్యులతో బతుకమ్మ ఆడటం ఇంత మంది కుటుంబ సభ్యులను కలిసినందుకు వారితో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నందుకు ఆనందంగా ఉందని తెలిపారు. 'బతుకమ్మ' బతుకుని కొలిచే పండుగ. ఎక్కడైనా దేవుళ్లకు పూలు పెట్టి కొలు స్తాము, కానీ పువ్వులనే దేవతగా కొలిచే సాంప్రదాయం మన తెలంగాణలో మాత్రమే ఉందన్నారు. తెలంగాణ సంస్కృతికి చారిత్రక చిహ్నం బతకమ్మని తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్నాయి. తెలిపారు.బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళలు తమ కష్ట సుఖాలు,ప్రేమ,స్నేహం, బంధుత్వం, ఆప్యాయత ్లు,భక్తి, భయం, చరిత్ర, పురాణాలు మేళవిస్తారు.ఈ పాటలు చాలా వినసొం పుగా ఉంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదా యాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ తెలంగాణ నేలపై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపుకుంటున్నారని తెలిపినారు.పూల ను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే పండుగ బతుకమ్మను అత్యంత వైభవంగా జరుపుకోవాలన్నారు. జిల్లా ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో బతుకమ్మ జరుపుకుంటారన్నారు.ప్రకృతితో మమేకమయ్యే పండుగ బతుకమ్మ అని కొనియాడారు. ప్రపంచంలో పూలను పూజించే సంస్కృతి తెలంగాణలో మాత్రమే ఉందన్నారు. జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, కష్టాలను తొలగించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. అందమైన బతు కమ్మలతో సంబరాలను చేసుకోవడం జరిగింది.పోలీస్ శాఖలో నిరంతరం విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందించే పోలీసు అధికారులు మరియు సిబ్బంది కుటుంబాలతో కలిసి నవరాత్రులలో భాగంగా ఈ రోజు ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలకు హాజరుకావడం ఆనందకరంగా ఉందని తెలిపారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసి ఈ పూల పండగను ఎంతో అందంగా ఏర్పాటు చేసిన పోలీసు అధికారులను ఈ సందర్భంగా అభినందిం చారు.అనంతరం బతుకమ్మ పాటలకు నృత్యాలు చేస్తూ మహిళలు,పిల్లలు ఆనందంగా గడిపారు

ఈ కార్యక్ర యమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్ ఎఆర్ డిఎస్పీ రంగ నాయక్, సూపరిం టెండెంట్ మణి, అల్లాదుర్గ్ సిఐ సతీమణి రేణుక రెడ్డి ,ఆర్.ఐశైలేందర్,ఎఆర్ఎస్ .ఐ నరేష్,మహిపాల్ గారితో పాటు జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ కెరటం
TELANGANA KERATAM
శుక్రవారం 11-10-2024

## బతుకమ్మ ఏర్పట్లను పరిశీలించినా తాశీల్దార్ సి ఐ లు



తెలంగాణ కెరటం అక్టోబర్ 10 దర్మపురి నియ్జెజక వర్గ ప్రథినిది జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పెద్దవాగు సమీపం లోని బతుకమ్మ ఘాటు వద్ద ఏర్పట్లను పరిశీలించినా స్తానిక తాశీల్దార్ ఆర్ శేఖర్ దర్మపురి సి ఐ రాంనర్సింరెడ్డి ఎస్ ఐ ఉమసాగర్ లు ఈ సందర్బంగా బతుకమ్మ ఆట ఆడుమహిళలకు ఏలాంటి అవాంచనియ్య సంఘటనలు జరుగకుండ తగుఏర్పట్లు శ్యానిటేషన్ ఇతర ఏర్పట్లు తీసుకున్నట్లు పేర్కోన్నారు ఈ కార్యక్రమంలో కారోబార్ సత్తీష్ అన్ని శాఖాల అదికారులు పాల్గోన్నారు

## దుర్గమాత అమ్మవారిని దర్శించుకున్న ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర మెంబర్ ఉదారి.

చంద్రమోహన్ గౌడ్



తెలంగాణ కెరటం,అక్టోబర్ 10,మందమర్రి శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగం గా మందమర్రి పట్టణం లోని షిర్కే ప్రాణ హిత కాలనీలోని పోలమా ంబ ఆలయంలో శరన్నవ రాత్రి ఉత్సవాల సందర్బంగా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇ డియా తెలంగాణ రాష్ట్ర మెం బర్ ఉదారి చంద్ర మోహన్ గౌడ్ ఆలయంలో దుర్గమాత అమ్మవారిని గురువారం దర్శించ ుకు న్నా రు.ఆలయ అర్చకుడు వంశీ కృష్ణచార్యులు చంద్రమోహన్ గౌడ్ ను ఘన స్వాగతం పలికారు. వస్త్రం తో ఆశీర్వచనం చేశారు.చంద్రమోహన్ గౌడ్ వెంట మంచిర్యాల జిల్లా నృత్య, కళాకారుల అసోసియేషన్ అధ్యక్షులు సునార్కర్ రాంబాబు నేతకాని, బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్, పట్టణ యువజన అధ్యక్షుడు ముడారపు శేఖర్ తదితరులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర మెంబర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలి.పండుగ ను ప్రజలంతా ఆనందం తో జరుపుకోవాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు మంచి పరిపాలన అందజేయాలని అమ్మవారిని కోరుకున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలి

-దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన
-ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక:అక్టోబర్10,(తెలంగాణ కెరటం)విజయదశమిని పురస్కరించుకొని వైభవోపేతంగా జరుగుతున్న దేవి నవరాత్రి ఉత్సవాల్లో బాగా దుబ్బాక పట్టణ కేంద్రంలోని పలు మండపాలలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చెడుపై మంచి సాధించిన విజయాలకు ప్రతీకగా విజయదశమి వేడుకలను నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తారని వెల్లడించారు. ఆ దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో వర్ధిల్లుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి దయవలన రానున్న రోజుల్లో దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని అమ్మవారి దయ కూడా దుబ్బాక నియోజకవర్గ ప్రజలపై ప్రత్యేకంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.అనంతరం ఆయా మండపాల యూత్ సభ్యులందరూ ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గన్నే వనిత భూమిరెడ్డి,ఆయా యూత్ అసోసియేషన్స్ ల సభ్యులు,ఆయా వార్డుల కౌన్సిలర్లు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మను నిమర్జనానికి తీసుకోవాల్సిన చిన్నారులు అఖిల రక్షణ



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10: కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు మండల ప్రజలు సద్దుల బతుకమ్మ పండుగ నిర్వహించారు ఈ సందర్భంగా మహిళా మణులు మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ పండుగ తెలంగాణకే పరిమితమైన ప్రకృతి పండుగ అశ్వయుజమాస శుద్ధ పాడ్యమి నుండి తొమ్మిది రోజులు జరుపుకుంటారు తెలంగాణ ఉద్యమంలో దీని ప్రాధాన్యత పెరిగి రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నాం పువ్వులనే పూజించే విధానం ఈ పండుగ విశిష్టత గత వెయ్యి సంవత్సరాల నుండి బతుకమ్మను గౌరమ్మగా పూజిస్తాము తెలంగాణ ప్రజలు వర్షాకాలం చివరిలో శీతాకాలం ప్రారంభంలో వస్తుంది దసరాకు ఒకటి రెండు రోజుల తేడాలో వస్తుంది ఇప్పుడు సద్దుల బతుకమ్మ జరుపుకుంటున్నాం తెలంగాణ ఉద్యమంలో ఒక ఉత్తేజం కలిగించే రాష్ట్ర సాధనలో కీలకపాత్ర వహించింది నేడు విదేశాలలో సైతం బతుకమ్మ ఆడుతున్నారు విమలం సంధ్య అక్క వామాపక్ష బావజలం ఉన్నవారు బడుగుల బతుకమ్మ ప్రచుర్యంలోకి తెచ్చారు క్రీస్తుశకం 1997 వేములవాడ చాళుక్యుల పరిపాలించే వారు వారి వేములవాడ రాజేశ్వరుణ బాగా ఆదరించేవారు ఆపదలో ఉన్నప్పుడు వారు వేములవాడ రాజేశ్వరి మాతాను ప్రార్థించే వారు స్వయంగా క్రీస్తు శకం 1006 బారి శివలింగాన్ని ప్రతిష్టించారు నిజాంనవాబుల దురగతాలను జానపదాల రూపంలో స్త్రీలు పాడుకునే వారు తమ శ్రమను హక్కులను లిప్ లేని పాటలు జానపదాలు రూపంలో పాడుకునేవారు తెలంగాణ ఏర్పడిన తర్వాత బతుకమ్మ చీరలు పంపిణీ తెలంగాణ జాగృతి ద్వారా కవిత ఆధ్వర్యంలో విశ్వవ్యాప్తి అయింది ఈ పండుగ నేడు పోటాపోటీగా జరుపుకున్నారు రోజు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటే నేడు బతుకమ్మ ఆడే తీరు మారింది డీజే పాటలకు అనుగుణంగా విభిన్న స్టెప్పులతో ఆడుతున్నారు అష్టమి రోజు గ్రామ కూడలిలో పేర్చి ఊర్లో డప్పు చప్పట్లతో బతుకమ్మలు ఒక్క దగ్గర పెట్టి ఆడి గ్రామ చెరువులో నిమజ్జనం చేసి ముత్తైదువులు ఒకరి వాయినాలు ఇచ్చుకుంటారు పెళ్లయిన ఆడపిల్లలను ఇంటికి అతిదులుగా పిలుచుకొని చీర సారె పెడతారు ఈ కార్యక్రమంలో మహిళా మణులు గ్రామస్తులు తరుతరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవాలి.

**బతుకమ్మల ఆటపాటలకు ప్రకృతి సైతం పరవశించింది.**

**కలెక్టరేట్ లో రంగురంగుల బతుకమ్మలతో ఘనంగా ఉత్సవాలు.**









తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 10)కలెక్టరేట్ లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు,తెలంగాణ పండుగల్లో బతుకమ్మకు ప్రత్యేక స్థానం ఉంది.మన పండుగ, మన సంస్కృతి ఆడపడుచుల ఔన్నత్యానికి సూచిక బతుకమ్మ.పూలను దేవతగా పూజించి ప్రకృతిని ప్రేమించే ఏకైక పండుగ బతుకమ్మ,నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,బతుకమ్మ పండుగను పురస్కరించుకుని గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) వద్ద బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. సంస్కృతి, సంప్రదాయాలకి ప్రతీకగా తెలంగాణ లో బతుకమ్మ పండుగ నిలుస్తుందని ముఖ్య అతిధిగా, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు కే సీతారామారావు, దేవ సహాయం, లతో కలిసి గౌరీమా ́కు పూజలు నిర్వహించి,

బతుకమ్మ సంబరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలకు చెందిన మహిళలు రంగురంగుల పూలతో అందంగా అలంకరించబడిన బతుకమ్మలతో ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరి బాగుండాలని గౌరమ్మ తల్లిని వేడుకుందామన్నారు. బతుకమ్మ పండుగ మన వారసత్వ పండుగ అని అన్నారు. మహిళలు ఆటపాటలతో పండుగను ఘనంగా నిర్వహించుకో వాలని అన్నారు. బతుకమ్మ పండుగ ప్రకృతి ప్రేమను ,సాంప్రదాయాలను ప్రతిబింబిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు తీరొక్క పువ్వులతో, పసుపు కుంకుమలతో అలంకరించిన బతుకమ్మలను తయారుచేసి, సామూహికంగా పాటలు పాడుతూ పూజలు చేశారు. బతుకమ్మ పండుగ ప్రజల్లో ఐక్యత, ఆత్మీయతను పెంపొందించడంతో పాటు, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేస్తుందని పేర్కొన్నారు. బతుకమ్మ చరిత్ర గురించి ఇప్పటి తరం తోపాటు భవిషత్ తరానికి తెలియజేయవలసిన అవసరముందని అన్నారు చెడు మీద విజయం సాదించిన్నపుడే దసరా పండుగా చేసుకుంటాం మని కలెక్టర్ తెలిపినారు . బతుకమ్మ పండుగ మహిళలకి ప్రత్యేకమని ప్రకృతి లో లభించే పూలను సేకరించి అందంగా బతుకమ్మ పేర్చి పూజిస్తారని, చిన్న పెద్దలందరు తొమ్మిది రోజులు పాటు పాటలు పాడుకుంటూ బతుకమ్మ ఆడుకుంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు. అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేయగా, చిరుజల్లులు కురుస్తుండగా మహిళలందరూ ఆనందంతో బతుకమ్మ చుట్టూ ఆటపాటలతోఆనందోత్సవాలను వ్యక్తం చేస్తూ గౌరమ్మను పూజిస్తూ పరవశించారు. ఈ ఉత్సవాలు పూల పండుగ ప్రాధాన్యతను చాటాయి. బతుకమ్మ గేయాలను ఆలపిస్తూ మహిళా ఉద్యోగులు యువతులు, మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆటలాడుతూ ఎంతో ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు.. మహిళలు తీరోక్క పూలతో గౌరమ్మను అలంకరించి అద్భుతమైన బతుకమ్మల ఆటపాటల నృత్యాల కు ప్రకృతి సైతం పరవశించి వర్షం కురిపించగా. వర్షాన్ని లెక్కచేయకుండా మహిళలు బతుకమ్మలను ఆడి పాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధికారులు, అన్ని కార్యాలయాల మహిళా సిబ్బంది అధికారులు తదితరులు భక్తి శ్రద్దలతో పాల్గొన్నారు.

# గ్రామ పరిశుభ్రతలో పాలుపంచుకుంటున్న గ్రామ యువకులు.





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 10):
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం రెండోరోజు వెల్టూర్ గ్రామంలో పరిశుభ్రత పనుల్లో రెండవ రోజు గ్రామ పంచాయతీ సిబ్బంది సైదులు మరియు యువకులు గుద్దటి బాలరాజు, సయ్యద్. దగ్గర ఉండి పరిశుభ్రత పనులు చేయించారు.పోస్ట్ ఆఫీస్ గల్లీ లో ఏపుగా పెరిగిన పిచ్చి చెట్లను తొలగిస్తూ అట్టి రహదారిని గ్రామస్తుల రాకపోకలకు వీలుగా కల్పిస్తున్న గ్రామ పంచాయితీ కార్యదర్శి ఉమాశంకర్ మరియు సిబ్బంది, గ్రామ యువకులు తమ వంతుగా ముందుకు వచ్చి సిబ్బందితో పాటు పాల్గొని గ్రామ పరిశుభ్రతలు పాలుపంచుకున్నారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, గుద్దటి బాలరాజు, సయ్యద్, వెంకటయ్య తదితరులు ఉన్నారు.ఇటీవల పలుమార్లు గల్లి పక్కనే ఉన్న ఇల్లు నివాసి ఖాదర్ పలుమార్లు చెట్లను తొలగించండి పాములు, తేలు వస్తున్నాయి అని గ్రూప్ లో సర్పంచ్ మరియు సెక్రటరీ గార్లకు చెప్పిన స్పందించిన గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పరిశుభ్రత కు నడుము బిగించడంతో కాలనీవాసులు వెంకటయ్య, ఖాదర్, వెంకటేశ్వర్లు, నిలిపాష తదితరులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## దుర్గాదేవి మండపాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన సురభి నవీన్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 10 : కోరుట్ల పట్ట ణ ంలోని గంగంపేట్ ముది రాజ్ సంఘం, చిరుత ఫ్రెండ్స్ యూత్, హనుమాన్ నగర్ బాలాత్రిపుర సుందరి సేవాదళ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ దుర్గా నవరాత్రోత్సవాల్లో భాగంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ గురువారం దుర్గా దేవి మంటపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు సోరుపాక రమేష్, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గోన్నారు.

## సద్దుల బతుకమ్మ పండగ సంబరాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ...



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు, బతుకమ్మ వేడుకలు నిర్వ హిం చడం జరిగింది.ఈ కార్యక్ర మా నికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ మ్మద్ షబ్బీర్ అలీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. బతుకమ్మ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతు మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందు ప్రియ సందడి చేశారు.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి ఇంట్లో బతుకమ్మ సంబరాలు చేసుకుంటారన్నారు. బొడ్డెమ్మతో మొదలుకొని ఎంగిలిపువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.. ఇలా దేని ప్రత్యేకత దానిదే ఉందన్నారు. తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా రంగు రంగుల పూలతో ప్రతి అడపడుచు ముందుంటున్నారు. వెయ్యి ఏళ్లుగా బతుకమ్మను ఇక్కడి ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....

# అచ్చంపేట మండలం నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన రమేష్.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 10):
నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి అచ్చంపేట మండల నూతన ఎస్సైగా బుధవారం రమేష్ బాధ్యతలు స్వీకరించారు గతంలో అమ్రాబాద్ మండల ఎస్సైగా విధులు నిర్వహించి అచ్చంపేట ఎస్సైగా బదిలీపై వచ్చారు గతంలో పనిచేసిన ఎస్సై రాములు నారాయణపేట విఆర్ కు బదిలీ అయ్యారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై రమేష్ మాట్లాడుతూమండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులకు సమన్వయము చేస్తూ న్యాయం చేస్తానని అన్నారు. సమస్యలు పరిష్కరిస్తూ మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కృషి చేస్తానని అన్నారు .మండలంలోని ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలని చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై రమేష్ మండల ప్రజలందరికీ దసరా పండుగను ఆనందాలతో జరుపుకోవాలని ప్రజలందరికీ ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో మహా అన్నదానం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 10 : దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కోరుట్ల పట్టణంలోని శ్రీ దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం ఎనిమిదవ రోజు అమ్మ వారు శ్రీ మహా చండి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా దేవి నిత్య పూజ, కుంకుమార్చన, మహా చండీయాగం, విశేష పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించారు. మహా చండీ యాగ కార్యక్రమంలో అధిక సంఖ్యలో జంటలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో శ్రీ దుర్గా సేవా సమితి సభ్యులు, మాలధారణ స్వాములు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నబీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్



దుబ్బాక:అక్టోబర్10,(తెలంగాణ కెరటం)సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలిష్ గౌడ్ కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా గీత పరిశ్రమకు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కిరణ్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు గాజుల భాస్కర్,పట్టణ అధ్యక్షుడు సుభాష్ రెడ్డి,ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు దేవుని ఉపేందర్, బోయ రాజశేఖర్, ఒబిసి మూర్ఛ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకోజి ప్రవీణ్ కుమార్, దళిత మోర్చా పట్టణ ఉపాధ్యక్షుడు ఆస రాజు, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాట్రియాల గ్రామంలోసద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగానిర్వహించారు.



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 10:మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో బతు కమ్మ సంబరాలు ఘనంగా నిర్వహిం చారు.తొమ్మిది రో జు లపాటు బతుకమ్మ వేడు క లను నిర్వహించిన మహిళలు గురువారం చివరి రోజు సద్దుల బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. రకరకాల పువ్వులతో పెద్ద పెద్ద బతుకమ్మలను తయారు చేసి గ్రామ చావడిలో ఏర్పాటు చేశారు. సాంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు సాంప్రదాయ పాటలు పాడుతూ పాటలు పాడుతూ బతుకమ్మ సంబరాలు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని చివరి రోజు బతుకమ్మకు వీడుకోలు పలికారు.

# గడ్డి మందు సేవించి యువకుడి ఆత్మహత్య



తెలంగాణ కెరటం, బెజ్జంకి ప్రతినిధి అక్టోబర్ 10 :
మండలంలోని తోటపల్లి గ్రామానికి చెందిన సొల్లు మేషక్, తండ్రి స్వామి, 30 సంవత్సరాల యువకుడు లారీ డ్రైవర్ గా పని చేస్తూ, మద్యానికి అలవాటు పడినాడు. బుధవారం సాయంత్రం గడ్డి మందు తాగి, ఆత్మహత్య యత్నానికి పాల్పడినాడు. ఇట్టి విషయాన్ని అతడే తోటపల్లి రిజర్వాయర్ చెరువు కట్టపై ఉండి, తమ్ముడు సునీల్ కు ఫోన్ ద్వారా తెలుపగా, 108 లో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి, మెరుగైన వైద్యం కోసం ప్రతిమ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ గురువారం ఉదయం 7.20 గంటలకు మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. తన అన్న మద్యం తాగిన మత్తులో గడ్డి మందును సేవించి చికిత్స పొందుతూ మరణించాడని మృతుని తమ్ముడు సొల్లు సునీల్ తెలిపిన వివరాల మేరకు కేసును నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు. మృతుడికి వివాహం కాలేదు. తల్లి మంజుల, మరో సోదరుడు వివేక్ ఉన్నారు.

## సద్దుల బతుకమ్మ ఏర్పట్లను పరిశీలించినా ఎం పి డీ ఓ విజయ లక్ష్మి





తెలంగాణ కెరటం అక్టోబర్ 10 దర్మపురి నియ్జెజక వర్గ ప్రథినిది జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజరాంపల్లి ఎండపల్లి పాతగూడూర్ గ్రామాలలో సద్దుల బతుకమ్మ ఏర్పట్లను పరిశీలించినా స్తానిక ఎంపిడీఓ విజయలక్ష్మీ ఈ సంగర్బంగా లైటింగ్ శ్యానిటేషన్ ఇతర ఏర్పట్లు పూర్తి చేసి బతుకమ్మ ఆడుమహిళలకు అన్ని సౌకర్యలు కల్పించాలని పంచాయితీ కార్యదర్శులకు తగుసూచనలు జారి చేశారు ఈ కార్యక్రమంలో ఎంపిఓ జక్కుల శ్రీనువాస్ రాజరాంపల్లి తాజ మాజీ ఎంపిటీసి గాజుల మల్లేశం పంచాయితీ కార్యదర్శులు పంచాయితి సిబ్బంది తదితరులు పాల్గోన్నారు

## ఉమామహేశ్వరంలో మహా గౌరీ గా దర్శనమిచ్చిన అమ్మవారు.





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 10):
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం శ్రీశైల ఉత్తర ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో దసరా నవరాత్రుల ఉత్సవాల్లో ఎనిమిదవ రోజు అమ్మవారిని మహా గౌరిగా అలంకరించిన అర్చకులు బుధవారం భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారి పూజలో పద్మశాలి యువజనసంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్ దంపతులు పాల్గొన్నారు. శివునికి పంచామృతాలతో అభిషేకం చేసి, అమ్మవారికి కుంకుమార్చన చేశారు. మహిళలు వడిబియ్యం పోశారు. పూజలో కోట కిషోర్, యాదగిరి, రాజేందర్, ప్రశాంతి, శోభ, రాధిక లు పాల్గొన్నారు.

# బతుకమ్మకు ఎంతో విశిష్టత...!

**పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్.**



తెలంగాణ కెరటం బచ్చన్నపేట మండలం అక్టోబర్ 10 తెలంగాణలో బతుకమ్మ పండుగకు ఎంతో విశిష్టత ఉందని బచ్చన్నపేట పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ దంపతులు... అన్నారు. గురువారం బతుకమ్మ పండుగ సందర్భంగా సతీ సమేతంగ పండుగలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతు... మండలంలో బతుకమ్మ సంబ రాలను ఘనంగా జరుపుకోవడం సంతోషమని అన్నారు. ముఖ్యంగా మండలంలోని వివిధ శాఖల మహిళ అధికారులు, ఉద్యోగినిలు వారి వారి కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున తరలివచ్చి బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించినందుకు వారిని అభినందించారు .బతుకమ్మ ప్రత్యేకంగా పూల పండుగని, దీనికి ఎంతో విశిష్టత ఉందని అన్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం నాటితో అమ్మవారు చివరి అలంకరణకు రావడం జరుగుతుందని, మహిళలందరూ పెద్ద ఎత్తున బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# అష్టలక్ష్మీ ఆలయంలో కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలు

**గజ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన స్వామి వారు**



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 10 : కోరుట్ల పట్టణంలోని పట్టణ ఆదర్శ నగర్ శ్రీ అష్టలక్ష్మీ సహిత శ్రీ లక్ష్మినారాయణ స్వామి దేవాలయంలో శరన్న వరాత్రి ఉత్సవాలో భాగంగా గురువారం గజ వాహనంపై స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా సౌభాగ్య వృద్ధి కోసమై పుష్పాలతో స్వామి వారికి అభిషేకం, శ్రీసూక్త లక్ష్మీహెూమం, సముద్రాల శ్రీరామాచార్యుల వైదిక నిర్వహణలో నిర్వహించారు. అనంతరం సాయంత్రం రథోత్సవం సందర్భంగా మహిళలు స్వామి వారికి మంగళహారులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ శరన్నవరాత్రోత్సవాలకు భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బురుగు రామస్వామి సుభద్ర దంపతులతో పాటు ఆలయ ప్రధాన అర్చకులు ఇందుర్తీ మధుసూదనా చారి, శ్రీపెరంబుదురి శ్రీనివాస్, సముద్రాల శ్రీరామాచార్యులు, అభిరామాచార్యులు, శ్రీకాంతాచార్యులు, ఎలిశెట్టి భూమారెడ్డి, చౌటుకురి అంజయ్య, ముత్యాల గంగాధర్, వెంకటేశ్వర్ రావు, ఇల్లేందుల వెంకట్రాములు, కోటగిరి మహేశ్, నవీన్, నల్ల గంగాధర్, నర్సయ్య,శ్రీనివాస్, కిరణ్,రమేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



తెలంగాణ కెరటం అక్టోబర్ 10 దర్మపురి నియ్జోజక వర్గ ప్రథినిది రామ రామ రామా ఉయ్యాలో రామనే శ్రీరామ ఉయ్యాలో అని సద్దుల బతుకమ్మ పండగ వేడుకలు ఘనంగా జరుపుకుని వెల్లిరా బతుకమ్మ వెల్లిరావమ్మ అంటు నవరాత్రులు బతుకమ్మ ఆటపాటలతో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామం పల్లె పట్టణంలలో బతుకమ్మ ఆటపాటలు ఆడిపాడినా మహిళ మణులు వెల్లిరా బతుకమ్మ వెల్లి రా అంటు బతుకమ్మ ను నిమజ్జనం చేశారు తెలంగాణ రాష్ట్రం లో పూలను అందగ పేర్చి బతుకమ్మను చేసి గౌరమ్మను పెట్టి అత్యంత బక్తి శ్రద్దలతో పూలను దేవతలా కొలిచె పండుగె బతుకమ్మ పండగా ఈ పండగ వేడుకలు జగిత్యాల జిల్లా దర్మపురి నియ్జోజక వర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు బతుకమ్మ ఆటపాటలతో ఘనంగా ఆడిపాడి వేడుకలా జరుపుకుని ఆయా గ్రామాలలోని చెరువులు కుంటలు వాగులు తదితరవాటిలలో నిమజ్జనం చేశారు ఈ సమదర్బంగా మహిళలు మాట్లాడుతు సద్దుల బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్రం కె వన్నె తెచ్చె పకృతి పండగ అని ఆశ్వయుజ మాస శుద్ద పాడ్యమి నుండి దొమ్మిది రోజులు ఘనంగా జరుపుకునె పండగె బతుకమ్మ పండగ అని తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోసించినా ఈ పండగ ప్రాదాన్యత సంతరించుకుని రాష్ట్ర పండుగగా జరుపు కుంటున్నట్లు తెలిపారు పూలను పకృతిని పూజించి ఆరాదించె పండగ బతుకమ్మ అని తెలంగాణ రాష్ట్ర సాదనంలో చాలా ఉత్తెజం కలిగించి రాష్ట్ర సాదనంలో కీలక పాత్ర వహించినాదని నేడు విదేసాలలో సైతం బతుకమ్మ పండుగ ఆడుతు పాడుతు పండగ జరుపుకుంటున్నారని తెలిపారు ఇంతఘనంగా జరుపుకునె ఈ సద్దుల బతుకమ్మ పండగకు ప్రభుత్వం అదికారులు అన్ని ఏర్పట్లు చేశారు

# ప్రకృతికే అందం మన బతుకమ్మ సంబరం...!

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా....!!**

తెలంగాణ కెరటం జనగామ అక్టోబర్ 10 బుధవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవనం ఆవరణలో టి.ఎం.జి.ఓ. ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం బతుకమ్మ పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు... ఈ కార్యక్రమానికి.. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)రోహిత్ సింగ్ లతో కలిసి... ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ హాజరయ్యారు.అందంగా అలంకరించిన బతుకమ్మ లను తిలకించి మహిళా అధికారులను, ఉద్యోగులను కలెక్టర్ అభినందించారు.
అనంతరం ఏర్పాటు చేసిన సభను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు
కలెక్టర్ కార్యాలయంలో... రంగు రంగు పూల బతుకమ్మలతో పండుగ వాతావరణం నెలకొంది కలెక్టర్ సతీసమేతంగా బతుకమ్మ పాటలకు లయబద్ధంగా అటలాడగా.. మహిళల కేరింతలతో సభాప్రాం గణం మారుమ్రో గింది. కలెక్టర్ దంపతులు మహిళలతో బతుకమ్మ ఆట ఆడి బతుకమ్మ ఉత్సవానికి మరింత ఊపును తీసుకువచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... బతుకమ్మ పండుగ సందర్భంగా... .ప్రతి మహిళ కలకాలం సంతోషంగా బ్రతకాలని కోరుకుంటున్నానని తెలిపారు. మహిళ ఉద్యోగులు అధిక సంఖ్య లో పాల్గొని....బతుకమ్మ సంబరాలను ఆనందంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉన్నదన్నారు మహిళలంతా ఉత్సాహంగా పాల్గొని కలెక్టరేట్ కు కొత్త శోభను తీసుకువచ్చారన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ ప్రథమ బహుమతిని డి ఆర్ డి ఎ వసంత బృంద సభ్యులు అందుకున్నారు.
ద్వితీయ బహుమతిని జనగామ యూ.పి.హెచ్.సి. డాక్టర్ శ్రీ తేజ బృందం అందుకోగా... తృతీయ బహుమతిని డిపిఓ స్వరూప బృందం అందుకున్నారు .కన్సోలేషన్ బహుమతులను ఎం.సి.హెచ్. హాస్పిటల్ బృందం, వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్ బృందం, బచ్చన్నపేట పి.హెచ్.సి. బృందం, డి.డబ్ల్యు.ఓ. జయంతి (ఐ.సి.డి.ఎస్.) బృందం, పాలకుర్తి పి.హెచ్.సి. బృందం అందుకున్నారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓ కొమరయ్య, ఎస్.హెచ్.జి. మహిళలు , ఇతర శాఖల జిల్లా అధికారులు రాదాకిషన్, రవీందర్, ఏ.ఓ.మల్సూరి , వివిధ శాఖల మహిళా అధికారులు, టి.ఎన్. జి.ఓ. అధ్యక్షుడు ఖాజా షరీఫ్, సెక్రటరీ శ్రీనివాస్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.









# సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి









దుబ్బాక :అక్టోబర్10,(తెలంగాణ కెరటం)సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి తో కలిసి గురువారం రోజున సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. దుబ్బాక పుర మహిళలకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు అతిపెద్ద పండగ సద్దుల బతుకమ్మ పండుగ అన్నారు. దుబ్బాక పుర ప్రముఖులు మహిళా మణులు దుబ్బాక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం చాలా సంతోషమన్నారు. అనంతరం పెద్ద చెరువు కట్ట పైన బతుకమ్మ సంబరాలలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.వారి వెంట మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.






# నానో కారు.. రతన్ టాటా డ్రీమ్ ప్రాజెక్ట్..

ఇంటర్నెట్ డెస్క్: నానో కారు.. ఇప్పటితరానికి దీని గురించి పెద్దగా పరిచయం లేకపోవచ్చు. రెండు దశాబ్దాల క్రితం అదో పెద్ద సంచలనం.

టాటా గ్రూపు నుంచి లక్ష రూపాయలకే కారు అనగానే.. అప్పటివరకు కారు కొనాలన్న ఊహ లేని వారి మదిలో సైతం మెదిలిన కారు అది. మధ్యతరగతి కోసం లక్ష రూపాయలకే కారు తీసుకొస్తామన్న రతన్ టాటా ప్రకటన వెలువడింది మొదలు.. ఎన్నో సందేహాలు.. మరెన్నో వివాదాలకు ఫుల్‌స్టాప్ పెడుతూ రోడ్ల పైకి అడుగుపెట్టిందీ కారు. ఇచ్చినమాట కోసం నష్టాలకు సిద్ధమయ్యారు రతన్ టాటా!!

### మధ్యతరగతి కోసం

దేశంలో కార్లు అంటే సంపన్నవర్గాలకే అనుకునే రోజులవి. మధ్యతరగతి కుటుంబాలకు ద్విచక్ర వాహనాలే దిక్కు. తండ్రి స్కూటర్ నడుపుతుంటే.. భార్య, పిల్లలు వెనక సీట్లో కూర్చునేవారు. ఆ ప్రయాణంలో తల్లిదండ్రుల మధ్య పిల్లలు నలిగిపోవడం చూసి చలించిన రతన్ టాటా.. మధ్యతరగతి వారి కోసం ఓ కారు తీసుకురావాలని నిర్ణయించుకున్నారు. కొన్నాళ్లకే తన మనసులో మాటను బయటపెట్టారు. అంతేకాదు దాన్ని లక్ష రూపాయలకే అందిస్తామని ప్రకటించారు. అలా పురుడుపోసుకుంది నానో కారు.రతన్ టాటా అనగానే గుర్తొచ్చేవి ఇవే..

### సందేహాలు.. వివాదాలు

టాటా గ్రూపు నుంచి నానో కారు ప్రాజెక్టు ప్రకటన వెలువడింది మొదలు సందేహాలు, వివాదాలు అన్నీఇన్నీ కావు. 'అదంతా అయ్యే పని కాదు' అంటూ చాలామంది పెదవి విరిచారు. తొలుత ఈ కారును పశ్చిమబెంగాల్‌లో తయారుచేయాలనుకున్నారు. అప్పట్లో టాటా గ్రూపునకు, అక్కడి వామపక్ష ప్రభుత్వం జరిపిన భూ కేటాయింపులకు వ్యతిరేకంగా మమతా బెనర్జీ ఉద్యమం నడిపారు. దీంతో ఈ ప్రాజెక్ట్ గుజరాత్‌కు తరలించాల్సి వచ్చింది. ఈ లక్ష రూపాయల కార్లు ఎడాపెడా రోడ్డు మీదకు వస్తే పర్యావరణం దెబ్బతింటుందన్న పర్యావరణవేత్తల ఆందోళనలూ చుట్టుముట్టాయి. కారు పనితీరుపైనా పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్రమోదీకి ఎన్నికల్లో సహకరించేందుకే రతన్



టాటా నానో కారును ఆగమేఘాల మీద తీసుకొచ్చారన్న అపవాదునూ ఎదుర్కొన్నారు.


### విడుదలే ఓ సంచలనం

ఎన్ని వివాదాలు చుట్టుముట్టినా.. ఆరోపణలు ఎదుర్కొన్న తన డ్రీమ్ ప్రాజెక్ట్ విషయంలో రతన్ టాటా వెనక్కి తగ్గలేదు. తొలుత 2008లో దిల్లీలోని ఆటో ఎక్స్‌పోలో నానో కారును ఆవిష్కరించారు. 2009లో మార్కెట్‌లోకి విడుదల చేశారు. 'లక్ష రూపాయలు కారు'గా బాగా ప్రాచుర్యం పొందిన ఈ కారు విడుదల కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు అప్పట్లో మీడియా చుట్టుముట్టింది.

# వర్షంలో తడిసిన ఆ నలుగురే 'నానో'కు పునాది

రతన్ టాటాతోపాటు గతంలో సంస్థ పగ్గాలు చేపట్టిన సారథులు ఇండియాను ఒక ఎకనామిక్ సూపర్ పవర్‌గా చూడాలనుకున్నారు. అందుకే పేద, మధ్య తరగతి ప్రజల అవసరాలు తీర్చేందుకు ఎక్కువగా కృషి చేశారు.అందులో భాగంగానే రతన్ టాటా 'నానో' కారును విడుదల చేశారు. అయితే ఈ కారు ఆవిష్కరణకు పునాది ఎలా పడిందో ఈ కథనంలో తెలుసుకుందాం.ఒకసారి రతన్‌టాటా తన కారులో ప్రయాణిస్తూ ఉండగా వర్షంలో ఒక స్కూటర్ మీద ఒక దంపతులిద్దరు, ఇద్దరు పిల్లలు ఇబ్బంది పడుతూ ప్రయాణించడం చూశారట. అంతే..వెంటనే ఆయన పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా దాదాపు రూ.ఒక లక్ష ధర ఉండేలా ఒక కారుని తయారు చేయాలనుకున్నారు. ఈ మాట చెప్పగానే ఎంతో మంది నవ్వుకున్నారు. లక్ష రూపాయల్లో కారుని ఎలా తయారు చేస్తారు? అని భయపెట్టారు. కొంత మంది వెటకారం చేశారు. కానీ టాటా మాత్రం వెనక్కి తగ్గలేదు. ఇంజినీర్లను పిలిపించారు. కానీ వారు లక్ష రూపాయల్లో కారుని తయారు చేయడం కుదరదని చెప్పారు. అయినా రతన్ టాటా అంతటితో ఆగిపోలేదు. ధైర్యంగా ముందడుగు వేశారు. చివరకు ప్రపంచంలోనే అత్యంత చవకైన కారు 'నానో'ను ఆవిష్కరించారు.

# ఆమెపై ప్రేమే రతన్ టాటాను భారత్‌కు తీసుకొచ్చింది..!



టాటా.. పరిచయం అక్కర్లేని పేరు. భారత్‌లో తిరుగులేని వ్యాపార సామ్రాజ్యాన్ని నెలకొల్పిన కుటుంబం. విలువలు, దాతృత్వానికి పెట్టింది పేరు.జంషెడ్జీతో మొదలైన టాటా ప్రయాణం దిగ్విజయంగా కొనసాగుతోంది. ఈ క్రమంలో వచ్చిన టాటా వారసులు సంస్థను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దారు. ముఖ్యంగా సంస్థకు ఆధునిక సొబగులద్ది, ఐటీ విభాగాన్ని సంస్థకు మూలస్తంభంగా మార్చడంలో రతన్ టాటా కీలకపాత్ర పోషించారు. ఆయన్ని ఇంటర్వ్యూ చేసి పీటర్ కేసే అనే రచయిత గతంలో 'ది స్టోరీ ఆఫ్ టాటా–1868 టు 2021' అనే పుస్తకాన్ని తీసుకొచ్చారు. అందులో రతన్ టాటా జీవితానికి సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలను పేర్కొన్నారు.

### రతన్ ఆడిన ఆట అదొక్కటే..

రతన్ టాటాను ఆయన నాన్నమ్మ ముంబయిలోని క్యాంపియన్ స్కూల్‌లో చేర్పించారు. టాటా కుటుంబాన్ని దాటి బయటి ప్రపంచం పరిచయం కావడం రతన్‌కు అదే మొదటిసారి. కూపరేజ్ రోడ్ ప్రాంతంలో ఉన్న ఆ స్కూల్ దగ్గర్లోనే సాకర్ స్టేడియం ఉండేది. కానీ, రతన్‌కు మాత్రం ఆటలంటే పెద్దగా ఆసక్తి ఉండేది కాదు. రతన్, ఆయన సోదరుడిని స్కూల్ నుంచి తీసుకురావడానికి వాళ్ల నాన్నమ్మ ఓ పాత భారీ రోల్స్ రాయిస్ కారును పంపేది. దాంట్లో ఎక్కడానికి రతన్, ఆయన సోదరుడికి సిగ్గుగా అనిపించేదట! ఇంటికి నడుచుకుంటూనే వెళ్లేవారు. తన జీవితంలో తాను ఆడినట్లు గుర్తున్న ఒకే ఒక్క ఆట అదొక్కటే (నడిచి వెళ్లడం) అంటారు రతన్ టాటా. తర్వాత కొన్నాళ్లకు స్కూల్‌కు కొద్దిదూరం వరకు కారులో వెళ్లి అక్కడి నుంచి దిగి నడుచుకుంటూ వెళ్లేవారట! తద్వారా తన స్నేహితులు తాను చెడిపోయానని అనుకునే అవకాశం ఉండదని రతన్ అనుకునేవారట.

# అసలైన రతనాన్ని కోల్పోయాం'..



పారిశ్రామిక దిగ్గజం, టాటా గ్రూప్ మాజీ ఛైర్మన్ రతన్ టాటా మరణం దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. ఆయన ఇక లేరన్న వార్తను ఎవరూ జీర్ణించుకోలేకపోతున్నారు.రతన్ టాటా మరణంపై ప్రముఖుల నుంచి సామాన్యుల వరకు సంతాపం తెలుపుతున్నారు.ఈ క్రమంలో బిజినెస్ టైకూన్ టాటాకు క్రీడా ప్రముఖులు సైతం తమ నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, సోషల్ మీడియా వేదికగా విచారం వ్యక్తం చేశాడు."బంగారు హృదయం కలిగిన వ్యక్తి. ఎంతో మంది జీవితాలను మార్చిన గొప్ప వ్యక్తి మీరు. సర్ మీరు ఎప్పటకీ ప్రతీ ఒక్కరి గుండెల్లో చిరస్మరణీయంగా ఉంటారు": రోహిత్ శర్మ"మనం అసలైన భారత రతనాన్ని కోల్పోయాం. రతన్ టాటా జీ లేరన్న వార్త ను తట్టుకోలేకపోతున్నాం. ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తి. మన హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోతారు. ఓం శాంతి": వీరేంద్ర సెహ్వాగ్"రతన్ టాటా జీ మరణ వార్త విని షాక్ అయ్యాను. ఆయన చాలా దూరదృష్టి గల వ్యక్తి. ఆయనతో గడిపిన క్షణాలను నేను ఎప్పటకి మర్చిపోలేను. ఆయన ఈ జాతి మొత్తానికి స్ఫూర్తినిచ్చాడు. ఆయనను అభిమానించే వారందరికీ బలం చేకూరాలని ప్రార్థిస్తున్నాను.

# జో రూట్ డబుల్ సెంచరీ.. సచిన్ రికార్డు సమం



ముల్తాన్ వేదికగా పాకిస్తాన్‌తో జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ మిడిలార్డర్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ ట్రిపుల్ సెంచరీతో విరుచుకుపడ్డాడు.ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 322 బంతులు ఎదుర్కొన్న బ్రూక్.. 29 బౌండరీలు, 3 సిక్సర్ల సాయంతో 317 పరుగులు చేసి ఔటయ్యాడు. టెస్ట్‌ల్లో బ్రూక్ చేసిన ఈ ట్రిపుల్ సెంచరీ రెండో వేగవంతమైనది.బ్రూక్ తన ట్రిపుల్‌ను 310 బంతుల్లో పూర్తి చేశాడు. టెస్ట్‌ల్లో ఫాస్టెస్ట్ ట్రిపుల్ సెంచరీ రికార్డు టీమిండియా ఆటగాడు వీరేంద్ర సెహ్వాగ్ పేరిట ఉంది. సెహ్వాగ్ 2008లో సౌతాఫ్రికాతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో 278 బంతుల్లోనే ట్రిపుల్ కంప్లీట్ చేశాడు.

టెస్ట్‌ల్లో ఫాస్టెస్ట్ ట్రిపుల్ హండ్రెడ్స్

- సెహ్వాగ్– 278 బంతులు– బ్రూక్– 310 బంతులు
- మాథ్యూ హేడెన్– 362 బంతులు
- సెహ్వాగ్– 364 బంతులుకాగా, ఈ మ్యాచ్‌లో బ్రూక్ ట్రిపుల్ సెంచరీతో చెలరేగగా.. జో రూట్ భారీ డబుల్ సెంచరీతో సత్తా చాటాడు.

రూట్ 375 బంతుల్లో 17 ఫోర్ల సాయంతో 262 పరుగులు చేసి ఔటయ్యాడు. వీరితో పాటు జాక్ క్రాలే (78), బెన్ డకెట్ (84) అర్ధ సెంచరీలతో రాణించడంతో ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌ను 823 పరుగుల వద్ద (7 వికెట్ల నష్టానికి) డిక్లేర్ చేసింది. ప్రస్తుతం ఇంగ్లండ్ పాక్ తొలి ఇన్నింగ్స్ స్కోర్ కంటే 267 పరుగుల ఆధిక్యంలో ఉంది.ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ తొలి ఇన్నింగ్స్‌లో 556 పరుగులకు ఆలౌటైంది. పాక్ ఇన్నింగ్స్‌లో అబ్దుల్లా షఫీక్ (102), షాన్ మసూద్ (151), అఘా సల్మాన్ (104 నాటౌట్) సెంచరీలతో కదం తొక్కగా.. సౌద్ షకీల్ (82) సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. ఇంగ్లండ్ బౌలర్లలో జాక్ లీచ్ మూడు వికెట్లు పడగొట్టగా.. గస్ అట్కిన్సన్, బ్రైడన్ కార్స్ చెరో రెండు.. క్రిస్ వోక్స్, షోయబ్ బషీర్, జో రూట్ తలో వికెట్ పడగొట్టారు.

# రియాన్ పరాగ్ ఓవరాక్షన్. షాకిచ్చిన అంపైర్(వీడియో)



ఢిల్లీ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో టీ20లో 86 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. దీంతో మూడు టీ20ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0 తేడాతో టీమిండియా సొంతం చేసుకుంది.

అయితే ఈ మ్యాచ్‌లో భారత యువ ఆల్‌రౌండర్ రియాన్ పరాగ్ వింత బౌలింగ్ యాక్షన్‌తో అందరిని ఆశ్యర్యపరిచాడు. కొత్త బౌలింగ్ యాక్షన్‌ను ప్రయత్నించి నవ్వుల పాలయ్యాడు.

అసలేం జరిగిందంటే?

బంగ్లా ఇన్నింగ్స్ 11వ ఓవర్ బౌలింగ్ చేసేందుకు భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్.. పార్ట్ టైమ్ స్పిన్నర్ రియాన్ పరాగ్ చేతికి బంతి అందించాడు. అయితే ఈ మ్యాచ్‌లో రియాన్ వేసిన మొదటి బంతినే బంగ్లా బ్యాటర్ మహ్మదుల్లా భారీ సిక్సర్‌గా మలిచాడు. తద్వారా పరాగ్ కాస్త నిరాశచెందాడు. ఈ క్రమంలో కొత్తగా ఏదైనా ప్రయత్నించి బంగ్లా బ్యాటర్లను ఇబ్బంది పెట్టాలనుకున్నాడు. దీంతో లసిత్ మలింగ స్టైల్‌లో బౌలింగ్ చేయాలని ప్రయత్నించి అడ్డంగా బుక్కయ్యాడు. ఆ ఓవర్‌లో నాలుగో బంతిని రియాన్.. మహ్మదుల్లాకు స్లింగ్లింగ్ డెలివరీగా సంధించాడు. అతడి బౌలింగ్ యాక్షన్ చూసి అందరూ ఆశ్చర్యపోయారు. అతడి బౌలింగ్ యాక్షన్‌పై అనుమానం వచ్చిన ఫీల్డ్ అంపైర్ మధన్ గోపాల్ థర్డ్ అంపైర్‌ను సంప్రదించాడు. రిప్లేలో బ్యాక్‌ఫుట్ నో బాల్‌గా తేలింది.

# హ్యారీ బ్రూక్ ఊచకోత.. పాక్‌పై ట్రిపుల్ సెంచరీ




ముల్తాన్ వేదికగా పాకిస్తాన్‌తో జరుగుతున్న తొలి టెస్టులో ఇంగ్లండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. మొదటి ఇన్నింగ్స్‌లో బ్రూక్ విధ్వంసకర ట్రిపుల్ సెంచరీతో మెరిశాడు.

ముల్తాన్ వికెట్‌పై పాక్ బౌలర్లకు బ్రూక్ చుక్కలు చూపించాడు. అతడని ఆపడం ఎవరి తరం కాలేదు. 310 బంతుల్లో 28 ఫోర్లు, 3 సిక్స్‌లతో బ్రూక్ తన తొలి ట్రిపుల్ సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు.

బ్రూక్ ప్రస్తుతం 305 పరుగులతో బ్యాటింగ్ చేస్తున్నాడు. అతడితో పాటు సీనియర్ ఆటగాడు జో రూట్(262) డబుల్ సెంచరీ సాధించాడు. రూట్‌తో కలిసి హ్యారీ బ్రూక్ నాలుగో వికెట్ 454 పరుగుల రికార్డు భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు.

ఇంగ్లండ్ ప్రస్తుతం తొలి ఇన్నింగ్స్‌లో 147 ఓవర్లు ముగిసే సరికి 5 వికెట్ల నష్టానికి 795 పరుగులు చేసింది. ఇంగ్లండ్ ప్రస్తుతం 239 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఈ మ్యాచ్ దాదాపుగా డ్రా అయ్యే సూచనలు కన్పిస్తున్నాయి.

## 'ఓం శాంతి ఓం' విడుదలైనప్పుడు నెగిటివ్ రివ్యూలు



బాలీవుడ్‌లో నా తొలి చిత్రం 'ఓం శాంతి ఓం' విడుదలైనప్పుడు, కొన్ని నెగిటివ్ రివ్యూలు వచ్చాయి. అందులో ఒక రివ్యూ నన్నెంతో బాధించింది. నా పని నేను పూర్తిస్థాయిలో చేసేలా చేసింది. నా యాస, మాట తీరు, ప్రతిభ, సామర్థ్యాల గురించి అందులో చర్చించారు. ఆవిధంగా నన్ను నేను మార్చుకున్నానని బాలీవుడ్ నటి దీపికా పదుకొణె తాజాగా ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఇందులో తన కెరీర్ గురించి మాట్లాడారు. కెరీర్ ఆరంభంలోనే తాను ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నానని చెప్పారు. ముఖ్యంగా తన తొలి సినిమా 'ఓం శాంతి ఓం' రిలీజ్ అయ్యాక.. అందులో తన మాట తీరు చూసి చాలామంది తీవ్ర విమర్శలు చేశారని చెప్పారు. ఆ సినిమాకు వచ్చిన రివ్యూలు చదివి.. తనని తాను ఎంతో మార్చుకున్నానని తెలిపారు.

' నెగిటివ్ రివ్యూలు కూడా ఒక్కోసారి మనకు మంచే చేస్తాయి. దానిని మనం తీసుకునే విధానంలో ఉంటుంది' అని ఆమె చెప్పారు. షారుక్ ఖాన్ కథానాయకుడిగా నటించిన 'ఓం శాంతి ఓం'లో దీపిక పాత్రకు వేరే నటి డబ్బింగ్ చెప్పింది. దీపిక లుక్స్‌తో ఆ వాయిస్‌కు ఏమాత్రం పొంతన కుదరలేదని అప్పట్లో పలువురు విశ్లేషకులు పేర్కొన్నారు. 'ఐశ్వర్య' అనే కన్నడ చిత్రంతో నటిగా తెరంగేట్రం చేసిన దీపికా పదుకొణె.. 'ఓం శాంతి ఓం'తో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. అనంతరం ఆమె బాలీవుడ్‌లోనే సెటిల్ అయ్యారు.




## జనవరిలో సెట్స్‌పైకి మహేశ్‌బాబు సినిమా

మహేశ్‌బాబు కథానాయకుడిగా ప్రముఖ దర్శకుడు రాజమౌళి ఓ భారీ ప్రాజెక్ట్ తెరకెక్కించనున్న విషయం తెలిసిందే. ఎస్-ఎస్ఎంబి29 ఇది ప్రచారంలో ఉంది. భారీ బడ్జెట్‌తో ప్రతిష్ఠాత్మక స్థాయిలో తెరకెక్కనున్న ఈ సినిమా గురించే సినీ ప్రియులందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే చిత్ర రచయిత విజయేంద్ర ప్రసాద్ తాజాగా ఎస్-ఎస్ఎంబి29 షూటింగ్ గురించి మాట్లాడారు. 'మాస్టర్ క్లాస్ బై మిస్టర్ విజయేంద్ర ప్రసాద్' అనే కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. జనవరి నుంచి మహేశ్ – రాజమౌళి మూవీ షూట్ ప్రారంభం కానుందని చెప్పారు. ఈ కథ రాయడానికి దాదాపు రెండేళ్లు టైమ్ పట్టిందన్నారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. దీనిపై సినీ ప్రియులు, ముఖ్యంగా మహేశ్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించ నున్నారు. దుర్గా ఆర్ట్స్‌పై కె.ఎల్.నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటి వరకూ చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి ఆవిష్కరించబోతున్నారని రచయిత విజయేంద్రప్రసాద్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మహేశ్ బాబు విభిన్నమైన లుక్‌లో కనిపించనున్నారని సమాచారం. ఈ చిత్రానికి 'గరుడ' అనే టైటిల్ ఫిక్స్ అవకాశం ఉందని ప్రచారం.



## రజనీ వేట్టయాన్ మూవీ

సాదాసీదా కథతో పట్టు తప్పిన కథనం గత సంవత్సరం జైలర్ వంటి బ్లాక్ బస్టర్ చిత్రం తర్వాత సూపర్‌స్టార్ రజినీకాంత్ నటిస్తోన్న కొత్త చిత్రం 'వే÷–టయైయాన్' దర్శకుడు జై భీమ్ వంటి కల్ట్ చిత్రాన్ని అందించిన టీ.జె.జ్ఞానవేల్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా భారీ బడ్జెట్ చిత్రాల నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ పాన్ ఇండియా మూవీగా నిర్మించింది. బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ మంజు వారియర్, ఫహాద్ ఫాజిల్ రానా దగ్గుబాటి, రితికా సింగ్, దుషరా విజయన్, రోహిణి, అభిరామి ఇతర కీలక పాత్రల్లో నటించడంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. గురువారం ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సినిమా రజనీకాంత్ ఇంట్రో బాగా కుదిరిందని కానీ ఫస్టాఫ్ చాలా స్లోగా నడిపించారని ఇంటర్వెల్ బ్యాంగ్ అదిరిపోయిందని చాలామంది పోస్టులు పెట్టాడుతున్నారు. సినిమాకు అనిరుధ్ సంగీతం వెన్నెముక అని మరోసారి తనేంటో రుజువు చేసుకున్నాడని,సెకండాఫ్ సినిమాకు బలమని అంటున్నారు. ముఖ్యంగా నేటి టెక్నాలజీని ఉపయోగించు కుని హత్యలు చేస్తున్న ఓ సీరియల్ కిల్లర్‌ను పట్టుకునే నేపథ్యంలో సాగే కథతో రజనీకాంత్‌తో జ్ఞాన్‌వే ల్ రాజా మంచి ప్రయోగం చేశాడని పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు. అమితాబ్ బచ్చన్ పాత్ర నిడివి తక్కువే అయినప్పటికీ మెప్పిస్తారని పోస్టులు పెడతున్నారు. సినిమా థ్రిల్లర్‌గా నడిచినా భావోద్వేగాలు కూడా ఆకట్టుకుంటాయంటున్నారు. అథియన్ ఓ ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్. నిజాయతీతో పాటు ధైర్యం ఎక్కువ. న్యాయం కోసం చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకోవడానికి ఏమాత్రం వెనకాడడు. అలాంటి అధికారిని శరణ్య (దుశారా విజయన్) అనే ఓ స్కూల్ టీచర్ హత్య కలచి వేస్తుంది. ఆ హత్యకి పాల్పడిన నిందితుడు తప్పించుకోవడంతో ప్రభుత్వంపైనా, పోలీసు అధికారులపైనా ఒత్తిడి పెరుగుతుంది. దాంతో అథియాన్ రంగంలోకి దిగాల్సి వస్తుంది. ఆయన కేసు బాధ్యతల్ని తీసుకున్న తర్వాత కొన్ని గంటల్లోనే హంతకుడిని మట్టు బెడతాడు. ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాలేమిటి?మానవ హక్కుల కోసం పోరాటం చేస్తున్న న్యాయమూర్తి సత్యదేవ్ (అమితాబ్ బచ్చన్) ఈ ఎన్‌కౌంటర్‌ని ఎందుకు తప్పు పట్టాడు. ఆ కేసుని మళ్లీ పరిశోధించాల్సిన అవసరం అథియాన్‌కి ఎందుకొచ్చింది? విజయవంతమైన తన 'జై భీమ్' తరహాలోనే మరోసారి దర్శకుడు న్యాయం, విద్య సమానంగా అందాలనే ఓ బలమైన అంశాల్ని ఎంచుకుని ఈ చిత్రాన్ని మలిచారు. కథ చెప్పిన ఉద్దేశం, దాన్ని ఓ క్రైమ్ థ్రిల్లర్‌గా ఎన్‌కౌంటర్స్‌తో ముడిపెట్టి చెప్పిన విధానం మెచ్చుకోదగ్గదే. అయితే రజనీకాంత్ ఇమేజ్‌కి తగ్గ వాణిజ్యాంశాలు కానీ, కథనం పరంగా సగటు ప్రేక్షకుడిలో ఆసక్తిని రేకెత్తించే మలుపులు కానీ లేకపోవడంతో సినిమా ఒక దశ దాటిన తర్వాత సామాజిక వ్యాఖ్యానంతో కూడిన ఓ డాక్యుమెంటరీలా అనిపిస్తుంది. సినిమా అంతా కేవలం ఓ హత్య కేసు చుట్టూనే సాగడం కూడా పెద్దగా మెప్పించదు. రజనీకాంత్‌ని ఆయన మార్క్ సన్నివేశాలతోనే పరిచయం చేసిన దర్శకుడు ఆ తర్వాత మెల్లగా కథలోకి వెళ్లారు. మానవ హక్కుల కోసం పోరాటం చేసే న్యాయమూర్తి సత్యదేవ్‌కీ, ఎన్‌కౌంటర్ చేసిన అథియన్‌కీ మధ్య సంఘర్షణ ద్వితీయార్ధానికి కీలకంగా ఉండొచ్చనే అభిప్రాయం కలిగినా, దర్శకుడు ఆ దిశగా దృష్టి పెట్టలేదు. దాంతో ఆ రెండు పాత్రల మధ్య సన్నివేశాలు సాదాసీదాగా సాగిపోతుంటాయి. ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో సాగిన డ్రామా కాస్త, ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ మాఫియా వైపు మళ్లడం, ఆ తర్వాత సన్నివేశాలన్నీ ప్రేక్షకుడి ఊహకు అందేలా సాగడంతోనే సినిమా పట్టు తప్పింది. రానా దగ్గుబాటి కార్పొరేట్ శక్తిగా కనిపిస్తాడు. ఆయన ఆ పాత్రలో కనిపించిన విధానం ఆకట్టుకుంటుంది. రితికా సింగ్, దుషారా విజయన్, మంజు వారియర్ పాత్రలు కథలో కీలకం.



## బన్నీ ఫ్యాన్స్ కోసం ఓ గుడ్ న్యూస్!

తెలుగు ప్రేక్షకులు 'పుష్ప 2' మూవీ కోసం తెగ ఎదురుచూస్తున్నారు. లెక్క ప్రకారం ఈపాటికే షూటింగ్ పూర్తయి, థియేటర్లలోకి వచ్చేయాలి. కానీ వాయిదా పడింది.ఈ ఏడాది డిసెంబరు 6న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తామని చాన్నాళ్ల క్రితమే ప్రకటించారు. ఇప్పుడు ఆ తేదీలో కూడా చిన్నపాటి మార్పు చేశారట.ఈ శుక్రవారం ఓటీటీల్లోకి 14 సినిమాలు.

. ఐదు డోంట్ మిస్

)అల్లు అర్జున్–సుకుమార్ కాంబోలో తీసిన 'పుష్ప' మూవీ 2021 డిసెంబరులో రిలీజైంది. ఎలాంటి అంచనాల్లేకుండా పాన్ ఇండియా వైడ్ రిలీజై, సెన్సేషన్ సృష్టించింది. దీంతో సీక్వెల్‌పై బీభత్సమైన అంచనాలు ఏర్పడ్డాయి. దీంతో దర్శకుడు సుకుమార్.. ప్రతి విషయాన్ని చాలా కేర్ తీసుకోవడం మొదలుపెట్టారు. అలా దాదాపు మూడేళ్లు గడిచిపోయింది.



ఆగస్టు 15న రిలీజ్ చేస్తామని ఈ ఏడాది ప్రారంభంలో ప్రకటించారు. కానీ షూటింగ్ ఆలస్యం కావడంతో డిసెంబరు 6కి ప్లాన్ మార్చారు. ఇప్పుడు ఒక్కరోజు ముందుకి రిలీజ్ డేట్ జరిపినట్లు సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తుంది. మరి ఇందుకు గల కారణాలు ఏంటి? బిజినెస్, ఓటీటీల లెక్కల పరంగా మార్పు చేశారా? మరేదైనా కారణముందా అనేది తెలియాల్సి ఉంది.

## రాజ్ తరుణ్ హీరోగా పాన్ ఇండియా చిత్రం

రాజ్ తరుణ్ , సందీప్ మాధవ్ హీరోలుగా నటిస్తున్న తాజా చిత్రం రామ్ భజరంగ్. సన్ రైజ్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై నిర్మాత స్వాతిసుధీర్ నిర్మిస్తున్న ఈ సినిమాకు సి.హెచ్.సుధీర్ రాజు దర్శకత్వం వహిస్తున్నారు.మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. దసరా సందర్భంగా రామ్ భజరంగ్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. ఫస్ట్ లుక్ పోస్టర్ చాలా ఆసక్తికరంగా మాసీగా ఉందని, ఇద్దరు హీరోలు రాజ్ తరుణ్, సందీప్ మాధవ్ చాలా డిఫరెంట్ లుక్‌లో కనిపిస్తున్నారు. 1980 బ్యాక్ డ్రాప్ లో రాబోతున్న ఈ సినిమాలో యాక్షన్ తో పాటు ఫ్యామిలీ ఎలిమెంట్స్ ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఐదు భాషల్లో (తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, హిందీ) ఈ సినిమాను విడుదల చెయ్యడానికి చిత్ర యూనిట్ ప్లాన్ చేస్తోంది.గదర్ 2 హీరోయిన్ సిమ్రత్ కౌర్, బిచ్చగాడు ఫేమ్ సట్న టీటస్, ఛాయా దేవి, మనసా రాధాకృష్ణన్ హీరోయిన్స్ గా నటిస్తున్న ఈ సినిమాలో రాజా రవీంద్ర, రవి శంకర్, షఫీ,



శివరామరాజు వెంకట్, సత్యం రాజేష్, ధనరాజ్, రచ్చ రవి, ఐశ్వర్య ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.

Edited, Printed Published & Owned by KUKKLA RAJU, Printed at: VARNITHA PRINTING PRESS, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: KUKKLA RAJU. RNI NO TELTEL/2022/82307 Cell: 9032191112 Email: telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net